వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 02, ఆగష్టు 2024 16 పేజీలు




# ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ చారిత్రాత్మకం

## సుప్రీం కోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తున్న బహుజన సంఘాలు

## తీర్పును స్వాగతించిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి



హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:

గడిచిన 50 సంవత్సరాల దళితుల చిరకాల వాంఛ సుప్రీం కోర్టు తీర్పుతో నెరవేరినట్లయింది. గిరిజన ఉపకుల సంఘాల వర్గీకరణ కోసం మాదిగ, గిరిజన సంఘాలు సుధీర్ఘకాలంగా పోరాటం చేస్తున్న విషయం విదీతమే నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వాల నుండి

16 పేజీలో

# చిన్నబోయిన సీనియారిటీ



## వైద్య కళాశాల కొలువుల్లో అవకతవకలు

## 32 పోస్టుల ఎంపికపై పలు అనుమానాలు.?

2లో

## పారదర్శకంగా జరగలేదని విమర్శలు

## అమ్మకానికి పెట్టినట్లు ఆరోపణలు

## అర్హుల పాలిట శాపంగా మారిన రాజకీయ వత్తిడులు

## సమగ్ర విచారణ కోరుతున్న ఆదివాసీ సంఘాలు

ములుగు క్రైమ్,ప్రభాతవార్త :

వైద్య కళాశాల పోస్టుల ఎంపికలో అవకతవకలు జరిగాయని ములుగు జిల్లా వ్యాప్తంగా ఆరోపణలు చక్కర్లు కొడుతున్నాయి. వైద్య కళాశాలలో కొలువులకు క్యూ కట్టిన అభ్యర్థులు ఫైనల్ లిస్ట్ ఎంపిక విధానంపై పలు అను మానాలు వ్యక్తం చేస్తున్నారు. వైద్య కళాశాలలో కొలువుల






















# చిన్నబోయిన సీనియారిటీ

**మొదటి పేజి తరువాయి**

భర్తీకి గాను ఈ ఏడాది మే నెలలో ఇచ్చిన నోటిఫికేషనులో ఉన్న నిబంధనలు పాటించలేదనే ఆరోపణలు వినబడుతున్నాయి. డిసెక్షన్ హాల్ అటెండెంట్ 4, డాటా ఎంట్రీ ఆపరేటర్ 10, ఆఫీస్ సబార్డినేట్ 8, థియేటర్ అసిస్టెంట్ 4, ల్యాబ్ అటెండెంట్ 4, రికార్డ్ అసిస్టెంట్ 2 పోస్టులను ఔట్‌సోర్సింగ్ పద్దతిలో భర్తీకి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. అభ్యర్థుల నుండి మే 15 నుండి మే 22 వరకు దరఖాస్తులు స్వీకరించారు. అర్హులతో కూడిన మొదటి జాబితాను జూన్ 11న విడుదల చేశారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లకు జులై 11 నుండి 15వ తేదీ వరకు పసర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టైపింగ్ స్కిల్ టెస్ట్ నిర్వహించారు. 347 మంది హాజరైన ఈ టైపింగ్ స్కిల్ టెస్టులో 21 మంది ఉత్తీర్ణులైనట్లు తెలుపుతూ, టైపింగ్ స్కిల్ టెస్ట్, విద్యార్హత, వయస్సు, పరిగణలోకి తీసుకొని పర్సంటేజీలు తీసేసి వివరిగా 32 మంది కూడిన జాబితా విడుదల చేశారు. జులై 27వ తేదీన 32 పోస్టుల తుది జాబితాను విడుదల చేశారు. ఈ జాబితా విడుదలతో కొందరు అనర్హులకు కొలువులు కట్టబెట్టారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. వైద్య కళాశాలలో ఔట్‌సోర్సింగ్ పద్దతిలో కొలువులకు ప్రయత్నించిన పలువురు గిరిజన అభ్యర్థులు తమకు అన్యాయం జరిగిందంటూ ఆవేదనచెందుతున్నారు. ఈ క్రమంలో ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నరసింహమూర్తి స్పందించారు. ములుగు జిల్లా వైద్య కళాశాలలో ఔట్‌సోర్సింగ్ పద్దతిన కొలువుల భర్తీలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని కోరారు. అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. జులై 27వ తేదీన ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 32 మందితో కూడిన తుది జాబితాను విడుదల చేసిన వైద్య కళాశాల ప్రిన్సిపాల్ పలువురు అభ్యర్థులు తుది జాబితాపై పలు ప్రశ్నలు లేవనెత్తడంతో



విడుదల చేసిన తుది జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా చెప్పాలని సూచించడంలో అంతర్యం ఏమిటని వైద్య కళాశాల ప్రిన్సిపల్‌ను ఆదివాసి నవనిర్మాణ సేవ రాష్ట్ర అధ్యక్షుడు నరసింహ మూర్తి ప్రశ్నించారు. డిసెక్షన్ హాల్ అటెండెంట్ కొలువుల భర్తీకి ఒక సంవత్సరం అనుభవం ఉండాల్సి ఉండగా ఆ కొలువుకి ఎంపిక కాబ డిన అభ్యర్థులకు అనుభవం లేదని త్రిమ్యాన్ కమిటీ విడుదల చేసిన జాబితాలో ఉండగా, నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రకారం సంవత్సరం అనుభవం ఉండాల్సి ఉన్నా అనర్హులను కొలువులను ఎందుకు ఎంపిక చేశారో అనుభవం ఉన్న ముగ్గురు కొలువులకు ఎందుకు భర్తీ కాలేదో వైద్య కళాశాల అధికారులు వివరణ ఇవ్వాలన్నారు. ఏ కోశాన చూసిన వైద్య కళాశాలల కొలువుల భర్తీలలో అనర్హులకు కొలువులు అమ్ముకున్నారా అనే ప్రశ్నలకు మెడికల్ కళాశాల అధికారులు సమాధానం చెప్పాలని ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నరసింహమూర్తి డిమాండ్ చేరశారు. వైద్య కళాశాలలో ఔట్‌సోర్సింగ్ కొలువుల భర్తీల ఎంపికపై నీలి నీడలు కమ్ముకుంటున్న ఈ క్రమంలో మెరిట్ లిస్ట్ అవకతవకలపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి, అర్హులకు కొలువులు దక్కేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# అన్యాక్రాంతమైన సీలింగ్ భూమిని గుర్తించాలి

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ఆగస్టు 01, ప్రభాతవార్త**

వరంగల్ నగరం దేశాయిపేట పరిధిలోని 306 సర్వే నెంబర్‌లోని సీలింగ్ భూమి కబ్జాకు గురైందని స్థానిక దళిత ప్రజా సంఘాల ఫిర్యాదు మేరకు స్పందించిన వరంగల్ ఎమ్మార్వో ఇక్బాల్ సర్వేయర్‌తో 8 గుంటల భూమిని మాత్రమే సర్వే చేయించడం జరిగింది. ఇందులో కొంతభూమి సీలింగ్ అని తేలినా ఇటీవల అందిన ఫిర్యాదు ప్రకారం కేవలం 8 గుంటలు మాత్రమే సర్వే నిర్వహించినట్లు తెలుస్తోంది. గతంలో అందిన ఫిర్యాదుల మేరకు 306 సర్వే నెంబర్‌లో 1, 2, 3 సబ్ డివిజన్ల వారీగా సీలింగ్ భూమి ఎంత వరకు అన్యాక్రాంతం అయిందో గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కబ్జాలకు గురవుతున్న దేశాయిపేట సీలింగ్ భూములను పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించి ప్రభుత్వం ద్వారా పట్టాలు పొందిన పేదల దళితులకు న్యాయంచేయాలని దళిత సంఘాల నాయకులు కోరుతున్నారు. లేని పక్షాన పట్టాలు చేత పట్టుకుని



సోమవారం జరిగే గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు అర్జీ ద్వారా తమ గోడు విన్నవించుకుంటామని తెలిపారు. దాదాపు దశాబ్ద కాలంగా ప్రభుత్వం ద్వారా పట్టాలు పొందిన కూడా స్థలాల కోసం న్యాయం పోరాటం చేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా తమకు న్యాయం జరిగేలా కలెక్టర్ స్పందించాలని ఆశా భావం వ్యక్తం చేశారు.

# సీజనల్ వ్యాధుల నిర్మూలనపై అవగాహన

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ఆగస్టు 01, ప్రభాతవార్త**

వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వాటి నిర్మూలనకు పాఠశాలలో బల్దియా వైద్య ఆరోగ్యశాఖ వరంగల్ సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిడబ్ల్యుఎంసి బయాలజిస్టు మాధవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమ నిర్వహణలో భాగంగా గురువారం జిల్లా పరిధిలోని





దేశాయిపేటలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దోమలు, ఈగల వల్ల ప్రబలే వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించినట్లయితే ప్రమాదకరమైన డెంగ్యూ నుంచి రక్షించుకోవచ్చని సూచించారు. ఇందులో భాగంగా ఇది పరిసరాల్లో నిరుపయోగంగా ఉన్న పాత్రలు, పూల కుండీలు, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ గ్లాసులు, సీసాలు, కూలర్లలో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. డెంగ్యూ వ్యాధిక కారకం ఎడిస్ దోమ అని దీనినే టైగర్ దోమ అంటారని, ఇది ఎక్కువగా ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న మంచినీటిలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఇది ఎక్కువగా రోజువారీ సమయంలో కాటు వేస్తుందని, పిల్లలు, పెద్దలు తప్పక శరీరం పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలన్నారు. ఈ సీజన్ ముగిసే వరకు దోమతెరలు వాడాలని, వేడి ఆహారం తీసుకోవాలన్నారు. అనంతరం అధికారులు విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్ కుమార్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ధరంసింగ్, హెల్త్ ఇన్స్‌పెక్టర్ మధుకర్, భద్రరవి, హెల్త్ అసిస్టెంట్లు జన్ను కోర్నెల్, యుంఎంఎస్ సిబ్బంది, ఆశా వర్కర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలనకు కళాకారుల పాలాభిషేకం

**తరిగొప్పుల, ఆగస్టు1 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ వేతనాలు పెంచికుటుంబాలలో వెలుగులు నింపారని అందుకు కృతజ్ఞతగా తెలంగాణ సాంస్కృతిక సారథి జనగామ బృందం కళాకారులు మండలకేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిదేళ్లుగా సారథి కళాకారులుగా సంక్షేమ పథకాలను ప్రచారం చేసునతన్న తమకు అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే వేతనాలు పెంచి మా కుటుంబాలలో వెలుగులు పంచి ఇచ్చారని కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో టీం లీడర్ గద్దర్‌సాంబయ్య, కళాకారులు గడిపె బాలయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, బావండ్లపల్లి చిరంజీవి, ముక్కెర సంపత్‌కుమార్, ఎదవెల్లి విజయ, బొమ్మెర రవి పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

**- జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**

**- సీజనల్ వ్యాధుల నియంత్రణకు అప్రమత్తంగా ఉండాలి**

**ములుగు జిల్లా, ఆగస్టు 01, ప్రభాతవార్త :**



గురువారం మంగపేట రైతు వేదికలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జీతో కలిసి మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వ హించాలని. ప్రతిరోజు ఫ్యాగింగ్ చేయాలని తెలిపారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవడం వల్ల ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ప్రజలు త్రాగునీటిని వేడిచేసి చల్లార్చి త్రాగాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వైద్య శాఖ ఆధ్వర్యంలో అవసరమైన చోట మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ఫివర్ సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైన పనులు చేపట్టాలని, గ్రామాలలో ఎక్కడ డార్క్ స్పాట్ ఉండకుండా అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, గ్రామాలలో ప్రతి ఇంటికి సురక్షిత త్రాగు నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించాలి, వర్షాకాలం నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని ప్రతిరోజు గ్రామంలోని ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త సేకరించి సెగ్రిగేషన్ షెడ్డుకు తరలించి కంపోస్టు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సబ్ సెంటర్ పరిధిలో ఆశా కార్యకర్తల ద్వారా గర్భిణీ స్త్రీలను గుర్తించి 100% ఏజెన్సీ రిజిస్ట్రేషన్ చేయాలని, గర్భిణీ స్త్రీలకు అవసరమైన టీకాలు సకాలంలో అందించాలని అన్నారు. గర్భిణి మహిళలకు పౌష్టికాహార లోపంతో బాధపడకుండా చూడాలని బిడ్డ ఎదుగుదలను రెగ్యులర్ చెకప్ ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయంలో కమలాపూర్‌లో బిల్ట్ ఫ్యాక్టరీ పరిశ్రమ ఏర్పాటు కై కమలాపూర్ గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్. మహేందర్ జీతో కలిసి మాట్లాడరు. అనంతరం కమలాపూర్ బిల్ట్ ఫ్యాక్టరీ పరిశ్రమ, గోదావరీ ఇంటెక్ వెల్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, డిఎం అండ్ హెచ్ఓ అప్పయ్య, తహసీల్దార్ వీరాస్వామి, ఎం.పి.డి.ఓ. శ్రీకాంత్, మండల అధికారులు, కార్యదర్శులు, బిల్ట్ ఫ్యాకటరీ ప్రతినిధి ప్రసాద్ నాయక్, సర్వేయర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

**రైతు రుణమాఫీ లోన్ల రెన్యువల్ పై కలెక్టర్ ఆరా..**

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చి రైతుల మేలు కోసం ప్రత్యేకంగా రుణమాఫీ పథకం తెచ్చిందని, అర్హులైన ప్రతి రైతుకు రుణ మాఫీ ఋణం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. గురువారం గోవిందరావుపేట మండలం పసరా, నాగారం కెనరా బ్యాంకును జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి, రైతు రుణమాఫీ లోన్ల రెన్యువల్ జరుగుతున్న ప్రక్రియ పై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్ల రుణమాఫీ ప్రక్రియలో కీలక పాత్ర పోషించాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణ మాఫీని రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని,రెన్యువల్ చేయాలని సూచించారు. రైతులకు సకాలంలో రుణం అందిస్తే విత్తనాలు, పెట్టుబడికి ఉపయోగం అవుతుందని రైతులకు రుణం భారంగా మారినందున రుణమాఫీ చేపట్టడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. 12 డిసెంబర్ 2018 నుండి 9 డిసెంబర్ 2023 వరకు క్రాప్ లోన్ తీసుకున్న రైతులకు లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత క్రింద ప్రభుత్వం విడుదల చేసిన రుణ మాఫీ నిధులు చేరి, రెన్యువల్స్ మాఫీ కావడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్, ఎం.ఏ.ఓ. జితేందర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

*గంగారం, ఆగష్టు 1, ప్రభాతవార్త*




ఎజెన్సీ ప్రాంతాల్లో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ టియుడబ్ల్యుజె(ఐజెయు) గంగారం మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక తహసిల్దార్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా గంగారం మండల కమిటీ అధ్యక్షుడు బూర్క యాదగిరి మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పని చేస్తున్న జర్నలిస్టుల ఎన్నో కష్ట నష్టాలకోర్చి విధులు నిర్వహిస్తున్నారని, ప్రజాస్వామ్యంలో నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు ఆశించిన ప్రయోజనాలు చేకూరలేదని, ప్రస్తుతమున్న ప్రజా ప్రభుత్వంలోనైనా ఎజెన్సీ ప్రాంత జర్నలిస్టులకు తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఇళ్లస్థలాలు కేటాయించి ఇందిరిమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, ప్రైవేటు కార్పోరేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలని డిమాండ్ చేసారు. ఎజెన్సీ ప్రాంతాల్లో జర్నలిస్టులపై జరిగే దాడులను అరికట్టేందుకు జర్నలిస్టులకు చట్ట బద్దమైన రక్షణ కల్పించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గంగారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కూనూరు అశోక్‌తో పాటు ఏదల్లపల్లి శంకర్, గుండగాని శ్రీధర్, జాడి భరత్, జున్ను దేవేందర్‌లు ఉన్నారు.

## ఆదివాసీ దినోత్సవాన్ని ప్రతి గూడెంలో జరుపుకోవాలి

*గూడూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త*



ఈనెల 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రతి ఆదివాసీగూడెంలో ఘనంగా జరుపుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ కోరారు. గూడూరులో గురువారం నిర్వహించిన తుడుందెబ్బ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీల హక్కులు, చట్టాల అమలు కోసం పోరాటాలు చేసి అమరులైన వారిని స్మరించుకోవాలని, ఘనంగా నివాళులర్పించాలని అన్నారు. పోరాటాల ఫలితంగానే భారత రాజ్యాంగంలోని హక్కులు చట్టాలు, జిఓలు రావడం జరిగిందన్నారు. అన్ని ఆదివాసీగూడాలలో ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకున్న అనంతరం అదేరోజు ఉదయం 10.30 గంటలకు మండల కేంద్రంలో ర్యాలీ ఉంటుందని, అనంతరం బస్టాండ్ సెంటర్‌లోని కొమురంభీం విగ్రహం వద్ద సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆదివాసీలు పెద్దెత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు బొల్లి సారయ్య, పడిగె నాగేశ్వర్‌రావు, రేగ వెంకటేశ్వర్లు, పూనెం యాకయ్య, పూనెం ఎర్రయ్య, కొట్టెం వజ్జయ్య, పడిగ మంగయ్య, తాటి సునీల్, వజ్జ పొట్టయ్య, మూతి బుచ్చిరాములు పాల్గొన్నారు.

## గూడూరులో ఎమ్మార్పీఎస్ సంబురాలు

*గూడూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త*



ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తన సానుకూల తీర్పును వెలువరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం గూడూరులో సంబురాలు జరుపుకున్నారు. ఈమేరకు బస్టాండ్ సెంటర్‌లో బాణాసంచా పేల్చి నినదించారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ దిశగా వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాశం సాంబయ్య, కత్తి స్వామి, కత్తి అశోక్, భిక్షపతి, కృష్ణ, శంకర్, వెంకటేష్, వినయ్, మనోజ్, ఎల్లయ్య, సూరయ్య, సాంబయ్య, యాకయ్య, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతి సిబ్బందికి దుస్తులు పంపిణి

*గూడూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త*



గూడూరు గ్రామపంచాయతి సిబ్బందికి గురువారం డ్రెస్‌కోట్స్‌తో పాటు రెయిన్‌కోట్లు పంపిణి చేసారు. ఈమేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పారిశుద్య సిబ్బందితో పాటు పలువురు సిబ్బందికి వాన కోట్లు, డ్రెస్ ఐడెంటిఫికేషన్ కోట్లు ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణల చేతుల మీదుగా అందజేసారు. దుస్తులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి భీమానాయక్ పాల్గొన్నారు.

## మహిళలకు భద్రత కరువు

### -సీఎం, డిప్యూటి సీఎం క్షమాపణ చెప్పాలి

### -పరకాలలో బిఆర్‌ఎస్ శ్రేణుల ఆందోళన

*పరకాల, ఆగష్టు 1, ప్రభాతవార్త*



రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళలకు భద్రత లేకుండా పోయిందని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి అన్నారు. అసెంబ్లీ వేదికగా అధికార పార్టీ మహిళా ప్రజాప్రతినిదులపై చేసిన అనుచిత వాఖ్యలు వ్యవహరించిన తీరుకు నిరసనగా బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు గురువారం పరకాల పట్టణంలో బిఆర్‌ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు దుంపేటి నాగరాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సారంగపాణి మాట్లాడుతూ మాజీ మంత్రి సీనియర్ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పట్ల, ఇతర మహిళలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలను ఖండిస్తున్నామని, ముఖ్యమంత్రి, బంత్రులు, మహిళలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. శాసనసభ సంస్కృతికి మచ్చతెచ్చేలా ముఖ్యమంత్రి ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. సీనియర్ ఎమ్మెల్యేలపై సీఎం మాటలు ఆయన దురహంకారానికి నిదర్శనమని చెప్పారు. సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులని, ఎంతో హుందాగా ప్రజలకు సేవ చేసే గుణం వారిదని తెలిపారు. అలాంటి మహిళా నేతలపై ఇంత చులకనగా మాట్లాడటం సరికాదన్నారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ఈ వాఖ్యలు వారిద్దరిపై మాత్రమే కాదని... మొత్తం మహిళలపై వారికున్న చులకన భావాన్ని తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. కచ్చితంగా మహిళలంతా కాంగ్రెస్ నేతల వ్యవహార శైలిని గనమిస్తున్నారని తెలిపారు. ఒక్కరోజే తెలంగాణలో నలుగురు మహిళలపై అఘాయిత్యాలు జరిగాయని, అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. నిత్యం ఎక్కడో ఒక చోట మహిళలపై అఘాయిత్యాలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా శాంతిభద్రతల పరిరక్షణ కోసం రేవంత్‌రెడ్డి సర్కారు కనీసం ప్రయత్నించడం లేదన్నారు. మందబలంతో కాంగ్రెస్ ప్రదర్శిస్తున్న దురహంకారాన్ని రాష్ట్ర ప్రజలందరు చూస్తున్నారని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్, నాయకులు ఏకు రాజు, శనిగరపు నవీన్, తెలంగాణ కుమార్, మహిళా నాయకురాళ్లు, గంట కళావతి, సాంబరాజు, జ్యోతి, బండి శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.




## టియుడబ్ల్యుజె మండల కార్యవర్గ ఎన్నిక

*గంగారం, ఆగష్టు 1, ప్రభాతవార్త*



టియుడబ్ల్యుజె (ఐజెయు) గంగారం మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నికను గురువారం నిర్వహించారు. జిల్లా కమిటీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ఎన్నికలో మండలశాఖ అధ్యక్షుడిగా బూర్క యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా గుండగాని శ్రీధర్, ఉపాధ్యక్షుడుగా ఎదుల్లపెల్లి శంకర్, సహ ఉపాధ్యక్షుడుగా జనగం ముత్తయ్య, సహాయ కార్యదర్శిగా జున్ను దేవేందర్, ముఖ్య సలహాదారుగా కూనూరి అశోక్, కోశాధికారిగా జాడి భరత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియలో జిల్లా కమిటి సభ్యులు పాలడుగు శ్రీధర్, గంగారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అశోక్, కార్యవర్గ సభ్యులు రవీందర్, సంతోష్, రాజు, భారత్, సురేష్, శేఖర్, లతీఫ్ పాల్గొన్నారు.

## పత్తిపంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

*కేసముద్రం రూరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త*



ప్రస్తుతం పత్తిపంటలో రసంపీల్చే పురుగుల ఉద్రృత్తి ఎక్కువగా ఉందని రైతు సొదరులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మహబూబాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.లక్ష్మినారాయణ అన్నారు. గురువారం మండలంలోని ఇంటికన్నె గ్రామంలో రైతులతో కలసి పత్తిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసం పీల్చే పురుగులైన పెనుబంక, తామర పురుగుల నివారణకు మోనోక్రోటోపాస్ మందు లీటరు నీటికి 1.6ఎం.ఎల్ లేదా ఎసిపెట్ ఒక లీటరు నీటికి 1.5గ్రాములు లేదా ఇమిడా క్లోపేడు మందు లీటరు నీటికి 0.5ఎం.ఎల్ తోపాటు వేప నూనె 1500పిపియం ఒక లీటర్ నీటికి 5ఎం.ఎల్ వారం రోజుల వ్యవదిలో రెండుసార్లు పిచికారి చేసి రసం పీల్చే పురుగుల ఉదృతిని తగ్గించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సుమన్, రవివర్మ, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణి

*కేసముద్రం, ఆగష్టు 1, ప్రభాతవార్త*

యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోరిక సాయిశంకర్ జన్మదినం సందర్భంగా కేసముద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణి చేసారు. యువజన కాంగ్రెస్ మండలశాఖ నాయకులు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో తొలుత పాఠశాల ప్రాంగణంలో కేక్ కట్ చేసి సాయిశంకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ముజ్జు, ఎండి రఫీఖాన్, ఎండి రషీద్‌ఖాన్, సయ్యద్ ఇబ్రహిం, ఎండి గౌస్, ఎండి నసీర్ పాల్గొన్నారు.



# మానవత్వానికి నిలువుటద్దం స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ

**-మతిస్థిమితం లేని వ్యక్తి పట్ల మానవత్వంతో స్పందించిన స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ బృందం**

కాటారం, ఆగస్టు 01, (ప్రభాతవార్త)

కాటారం మండలం అంకుశపూర్ గ్రామపంచాయతీ పరిధిలో దస్తగిరిపల్లిలో మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న వ్యక్తి గురించి స్థానికుల సమాచారంతో తెలుసుకున్న స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ కొట్టే సతీష్ మరియు అతని సేవా బృందం అక్కడికి చేరుకొని, మతిస్థిమితం లేని వ్యక్తికి నాయి బ్రాహ్మణ సంఘ మిత్రులు రాజు, శ్రీకాంత్ సహకారంతో కటింగ్ చేసి ఆ వ్యక్తికి స్నానం చేపించి,బట్టలు, భోజనం అందివ్వడం జరిగింది. కటింగ్ చేసి తర్వాత అతనికి కొందరు



వ్యక్తులు గుర్తుపట్టి అతని పేరు రాజేష్ మరియు స్వగ్రామం నాగారం అని తెలవడంతో నాగారం మాజీ సర్పంచ్ గారికి సంబంధిత విషయం తెలిపి అతనిని ఆటోలో నాగారంకు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు కొట్టే సతీష్, సిఆర్పిఎఫ్ జవాన్ మనోహర్, కదారి విక్రమ్, ఆదిత్య, రాజు శ్రీకాంత్, హైమద్, రవి, సుమన్, పహీం, ఇంతియాజ్, ఫయాజ్ మరియు దస్తగిరిపల్లె గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ పుణ్య కార్యానికి కీలక పాత్ర పోషించిన నాయిబ్రహ్మణ సంఘ సభ్యులు సముద్రాల రాజు మరియు అడ్డూరి శ్రీకాంత్ లను గ్రామస్తులు, సేవా సంస్థ సభ్యులు శాలువాతో సత్కరించారు. ప్రతి రోజు మన చుట్టూ ఇటువంటి సంఘటనలు ఎన్నో కనిపిస్తూ ఉంటాయి. మతిస్థిమితం కోల్పోయి, కుటుంబాల ఆదరణ నోచుకోక యాచకులుగా సంచరిస్తున్న వారిని చేరదీయాలని, మానవత్వంతో ప్రతి ఒక్కరు స్పందించాలని పిలుపునిచ్చిన స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ.




# వర్గీకరణపై సుప్రీం తీర్పు ఆర్టికల్ 14 సమానత్వంకు భంగం!

**-ఆర్టికల్ 341కు విఘాతం**

**-9 మంది ధర్మాసనం కోసం కేంద్రం మీద ఒత్తిడి తీసుకొస్తం**

**-ఎవరు ఉద్రేక, ఉద్వేగాలకు లోనుకావొద్దు, సంయమనం పాటించాలి**

**-ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షులు పీక కిరణ్**

కాటారం, ఆగస్టు 01, (ప్రభాతవార్త)



అగ్రవర్ణ రాజకీయ పార్టీల కాలం చెల్లిన ఎస్సీ వర్గీకరణను పదే పదే ముందుకు తీసుకొచ్చి అన్నదమ్ములాంటి మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సి వర్గీకరణ ప్రయత్నాలు భారతదేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో రాష్ట్రాలకు ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు లేదని, ఎస్సీ ఎస్టీలకు వర్గీకరించలేమని రాజ్యాంగంలో ఎక్కడ లేదని ఇచ్చిన తీర్పును గౌరవించాలన్నారు. జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్, జాతీయ న్యాయశాఖ ఎస్సీ వర్గీకరణ సాధ్యం కాదని ఇది రాజ్యాంగ విరుద్ధమని తేల్చి చెప్పినప్పటికి కూడా అగ్రవర్ణ రాజకీయ పార్టీలు వారి స్వార్ధ ప్రయోజనాల కోసం దళితులను విడదీయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడ దళితులు కలిసి ఉంటే రాజ్యాధికారం వారి సొంతమవుతుందని స్వార్థంతో దళితులను విడదీసే కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్త చేశారు. తెలుగు రాష్ట్రాల్లోని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు విరమించుకోవాలని పీక కిరణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ మాల మహానాడు నాయకులు వావిళ్ళ రమేష్ బోడ బాపు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**-బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తిరెడ్డి**

చిట్యాల, ఆగస్టు 01, (ప్రభాతవార్త)



త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అత్యధిక సర్పంచ్ వార్డు సభ్యులు, ఎంపిటీసీ, జెడ్పిటిసి స్థానాలన కైవసం చేసుకుని సత్తా చాటాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన గురువారం మండల స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా కీర్తిరెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, పార్టీని బలోపేతం చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని అన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిషిధర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు నాగపురి రాజమౌళి గౌడ్, పార్లమెంట్ కో కన్వీనర్,మండల ఇంచార్జ్ లింగమల్ల ప్రసాదరావు, రాష్ట్ర, జిల్లా, మండల శక్తి కేంద్ర బూత్ అధ్యక్షులు చెక్క నరసయ్య, జగ్గయ్య, శ్రీపెల్లి అనిల్, కంచ కుమారస్వామి, వెంకన్న, సుదగాని శ్రీనివాస్, అశోక్ చారి, సుందర్, మైదం శ్రీకాంత్, రాయిని శ్రీనివాస్, అనువ మహేష్, కత్తుల ఐలయ్య, చింతల రాజేందర్, అజయ్, వీరస్వామి, రాకేష్, శ్రీనివాస్, రాజు, సారంగపాణి, బిక్షపతి, ప్రభాకర్, మొగిలి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం

**-ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు**

**-అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం**

చిట్యాల, ఆగస్టు 01, (ప్రభాతవార్త)



ఎస్సీల వర్గీకరణ కోసం ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో చేస్తున్న ముప్పై ఏళ్ల పోరాటం ఫలించింది. ఎస్సీల వర్గీకరణ చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఇస్తు భారత అత్యున్నత స్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇవ్వడం హర్షదాయకమని ఏవైఎస్, ఎమ్మార్పీఎస్, ఏబిఎస్ఎఫ్, నాయకులు అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో ఏవైఎస్ మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పార్టీలకు అతీతంగా పాలాభిషేకం చేసి, బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏవైఎస్ రాష్ట్ర నాయకుడు పుల్ల మల్లయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వర్గీకరణపై అత్యున్నత ధర్మాసనం సుప్రీంకోర్టు 6:1 మెజార్టీతో సిజెఐ జస్టిస్ చంద్ర చూడ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం తీర్పులో వెల్లడించడం హర్షదాయకమని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసి రిజర్వేషన్లను కల్పించాలని కోరారు. ఇది ముమ్మాటికి ఎమ్మార్పీఎస్ తప్పక నేత మందకృష్ణ మాదిగ సాధించిన విజయమని స్పష్టం చేశారు. ఆగస్టు ఒకటి చరిత్రలో నిలిచిపోయే రోజు అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన అవకాశమని పేర్కొన్నారు. జిల్లా, మండల నాయకులు జన్నె యుగేందర్, ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు నేరేళ్ల ఓదెలు, ఏపీఎస్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్, నాయకులు బొడ్డు ప్రభాకర్, దొడ్డి కిష్ట య్య, అంబాల అనిల్, ఆనందం, మాస్ రమేష్, రాజేందర్, సమ్మయ్య, పాముకుంట్ల చందర్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మృత కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

కాటారం, ఆగస్టు 01, (ప్రభాతవార్త)


కాటారం మండలం బొప్పారం గ్రామంలో ఎర్రోళ్ల మల్లయ్య ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని మరియు గారేపల్లి గ్రామంలో గద్దం లచ్చయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి పుట్ట మధుకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృత కుటుంబాలకు సంబంధించిన బంధువులను పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అండగా ఉంటామని, ఆధ్యైర్యపడవద్దని భరోసా కల్పించారు. వారి వెంట స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



# గర్భిణీ స్త్రీలను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలి

**-పివో డాక్టర్ పద్మశ్రీ**

చెన్నారావుపేట, ఆగస్టు 1, (ప్రభాతవార్త)



వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఇంటింటి సందర్శన చేపట్టి గర్భిణీ స్త్రీలను గుర్తించి వైద్య పరీక్ష లు నిర్వహించాలని జిల్లా ప్రోగ్రాం అధికారిని డాక్టర్ పద్మశ్రీ అన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ప్రోగ్రాం అధికారిని ఆకస్మికంగా సందర్శించారు. పలు రికార్డు రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య పరీక్షల అనంతరం వారిని ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అలాగే 102 వాహనాలు అందుబాటులో ఉన్నందున గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకురావాలన్నారు. మెరుగైన వైద్య సేవలు ఉన్నందున ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. వైద్యాధికారిని సరోజ, సిహెచ్‌వో భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

గణపురం, ఆగస్టు 01, (ప్రభాతవార్త)



ఈ నెల 3 శనివారం భూపాలపల్లి నియోజకవర్గ పర్యటనకు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, ఎంపీ కడియం కావ్య, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి తదితర ముఖ్య నేతలు రానున్నారని. ఈ పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గురువారం అసెంబ్లీ నుండి మీడియాకు వీడియో సందేశంలో పర్యటన వివరాలు తెలిపారు. ఉదయం 10 గంటలకు గణపురం మండలంలోని గాంధీనగర్ గుట్టలల్లో 60 ఎకరాలల్లో ఇండస్ట్రీయల్ పార్కు అభివృద్ధి నిర్మాణ పనులకు మంత్రులచే శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం భూపాలపల్లిలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన డ్రగ్స్ స్టోరేజ్ రూమ్ అండ్ డాక్టర్స్ క్యాంటీన్ను మంత్రులు ప్రారంభించి, హెల్త్ రివ్యూలో పాల్గొంటారు. అనంతరం కలెక్టరేట్లోని ఐడిఓసి హాల్‌లో అన్ని శాకల అధికారులతో నిర్వహించే జిల్లా స్థాయి రివ్యూ సమావేశంలో పాల్గొననున్నారని తెలిపారు.

# శరవేగంగా నయీంనగర్ పెద్దమోరీ పనులు

-సెప్టెంబర్ 9న ప్రారంభించేందుకు చర్యలు

-పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త: దశాబ్దాలుగా ముంపు ప్రాంతాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహానగరంలోని ప్రధాన సమస్యలుగా ఉన్న నయీంనగర్(పెద్దమోరి) నిర్మాణ పనులను శరవేగంగా జరుగుతున్నాయని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం నగర మేయర్ గుండు సుధారాణి కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి మున్సిపల్ కమీషనర్ అశ్వినితానాజీ వాకడేలతో కలిసి పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం కాజీపేట ఆర్‌ఓబిని పరిశీలించారు. నయీంనగర్ బ్రిడ్జి సెప్టెంబర్ 9వ తేది వరకు ప్రారంభించేలా



చర్యలు చేపడుతామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజుల్లోనే ఖబ్జాలకు గురైనా ప్రాంతాలను గుర్తించి పరిష్కారం చూస్తున్నాం కాబట్టే ఇటీవలే కురిసిన వర్షాలకు గత చర్యలు పునరావృతం కాలేదని తెలిపారు. బ్రిడ్జి పనులతో పాటు పాదరక్షకుల మార్గం, మోరి పనులను కూడా నిర్ణిత సమయంలో పూర్తి చేస్తామని తెలిపారు. పాలక వర్గం, అధికారులు సమిష్టిగా కదిలి వెళ్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. కాజీపేట బ్రిడ్జ్ పనులను కూడా వేగవంతం అయ్యేలా అప్పటికే డిజైన్ల కోసం కలకత్తా బృందంతో మాట్లాడటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బట్టి శ్రీనివాసరావు, ఈవి.శ్రీనివాసరావు, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, తోట వెంకన్న, మానస రామ్ ప్రసాద్, కీటి శారద, ఆనంద్, గుంటి రజిత, శ్రీనివాస్, రాజు, జిల్లా మహిళా బ్లాక్ అధ్యక్షులు బంక సరళ, సంపత్, సీనియర్ నాయకులు, నాయిని లోఖ్మారెడ్డి, రహీమున్నిసాబేగం, మున్సిపల్ అధికారులు ఇరిగేషన్ అధికారులు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేయాలి

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి

శాయంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త



రాష్ట్ర సంక్షేమ పథకాలను ప్రజలకు అందించ డంలో ఎన్ఎస్‌యుఐ ముఖ్యపాత్ర పోషించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశానుసారం ఎన్ఎస్‌యుఐ మండల ఉపాధ్యక్షుడిగా తూర్పాటి శేఖర్‌ను ప్రకటించారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేయాలని, ఎన్ఎస్‌యుఐలో రాణించి ఎంతో మంది ఉన్నతమైన స్థానాలలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు వైనాల కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాదు నాగరాజు, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు కొమ్ముల విష్ణు, యూత్ నాయకులు పల్లెబోయిన రాజు, మునుకుల నరేష్‌రెడ్డి, కుమారస్వామి, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కండక్టర్‌పై మహిళా ప్రయాణికురాలు దాడి

-కండక్టర్‌పై దాడిని ఖండించిన కార్మిక సంఘం నాయకులు

ప్రభాతవార్త- బాలసముద్రం:



వరంగల్ టూ డిపోకు చెందిన కండక్టర్ కమలాకర్‌రెడ్డి బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్ ఏటూరునాగారం డ్యూటి చేయుచుండగా హనుమకొండ బస్ స్టేషన్ నుంచి మధ్యాహ్నం 3.30 నిమిషాలకు బయలుదేరి 4.20 నిమిషాల సమయంలో ఆత్మకూరు పాతబస్టాండు వద్ద 50 సంవత్సరముల ఒక మహిళ బస్సు ఎక్కి బస్సు యొక్క బానేట్‌పై కూర్చోగా డ్రైవర్ బానట్‌పై వద్దని జారీ కింద పడతావని ఎంత చెప్పిన వినలేదు. కండక్టర్ కూడా బానెట్‌పై ప్రమాదం నీకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని వెంటనే బస్సు లోపలికి వెళ్లమని అన్నాడు. కానీ మహిళ బానట్‌పై నుండి కదలకపోవడంతో బస్సును డ్రైవర్ ఆపే క్రమంలో ప్రయాణికురాలు తీవ్ర పదజాలంతో కండక్టర్, డ్రైవర్‌ని తిట్టడంతో వారు ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తిరిగి బస్సు ఆత్మకూరు నుండి ఏటూరునాగారంనకు బయలుదేరి వెళుతుండగా ఆ మహిళ యొక్క కుమారుడు మహిళా ఇద్దరు టూ వీలర్‌పై బస్సును వెంబడించి మల్లంపల్లిలో బస్సును ఆపి బస్సు ఎక్కి ఆ మహిళా, మహిళ యొక్క కొడుకు కండక్టర్‌పై తీవ్ర పదజాలంతో తిడుతూ చెప్పులతో దాడి చేశాడు. జరిగిన సంఘటనను చూసిన బస్సులోని ప్రయాణికులు ఎంత వారించిన ఆ మహిళ, తన యొక్క కుమారుడు, చెప్పుల దాడిని ఆపలేదు. వెంటనే కండక్టర్ తనపై జరిగిన దాడిని ఆర్టీసి అధికారులకు తెలియజేశారు. తదనంతరం ములుగు బస్టాండు వద్ద బస్సు ఆపి ములుగు పోలీస్‌స్టేషన్‌లో ఆ మహిళాపై ఆమె కుమారుడిపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సంఘటనలో తెలిపిన వెంటనే వరంగల్ టు డిపో ఇంచార్జి డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మి ములుగు పోలీస్‌స్టేషన్‌కి వచ్చి కండక్టర్‌పై జరిగిన దాడిని తెలుసుకొని స్థానిక ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. ఇట్టి సంఘటనపై కార్మిక సంఘ నాయకులు, సిహెచ్‌ఆర్ చందర్, చల్లేటి కిరణ్, జితేందర్‌రెడ్డి, శ్రీనివాస్, యాకస్వామి దాడిని ఖండించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా మేనేజ్మెంట్ కార్మికులకు తగిన రక్షణ కల్పించాలని కోరారు.

## ఎస్సీ వర్గీకరణపై మందకృష్ణకు పాలాభిషేకం

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు మందకృష్ణకు దళిత సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు. గురువారం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పూలమాలవేసి పాలాభిషేకం చేసిన అనంతరం దళిత సంఘం నాయకులు మాట్లాడుతూ.. మోడీ నాయకత్వంలో కంఎద్ర ప్రభుత్వ సహకారంతో ఎస్సీ వర్గీకరణ సానుకూలమైందని, సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణపై సానుకూలంగా స్పందించడం దళిత సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాడుగుల వెంకటస్వామి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నక్క సునీల్, అంబాల చక్రపాణి, సురేష్, వచునూరి కరుణాకర్, తాళ్లపల్లి అశోక్, ఆశీర్వాదం అయ్యప్ప స్వామి, మహేందర్, రవీందర్, చిరంజీవి, సదానందం, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల ఫలితమే వర్గీకరణ తీర్పు

శాయంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు హర్షనీయమని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అరికిల్ల దేవయ్య అన్నారు. అనంతరం స్థానిక ఎంపిడివో ఎస్ఐ ప్రమోద్ కుమార్‌కు స్వీట్లు తినిపించి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగిందని అలుపెరుగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగతో పాటు ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఉపకులాల వర్గీకరణ వల్ల భవిష్యత్తులో పిల్లలు విద్య, వైద్యం, రాజకీయ ఆర్థిక రంగాల్లో ఎన్నో అవకాశాలు వస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాల వారిగా ఎస్సీ వర్గీకరణ అమలు తొందరగా చేసి మాదిగలకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పసుల ప్రవీణ్‌కుమార్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నిరంతర అభ్యాసనతోనే అభివృద్ధి

-కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి


ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 1 ప్రభాతవార్త :



నిరంతర అభ్యాసనతోనే అభివృద్ధి అనికేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగ సెమినార్‌హాల్‌లో గురువారం సాయంత్రం కేయూ సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ (సెల్ట్ ) ఆధ్వర్యంలో విద్యార్థులకు 40రోజులు ఎంపికచేసిన విశ్వవిద్యాలయ బోధనేతర ఉద్యోగులకు నాలుగు వారాల స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్, కెపాసిటీ బిల్డింగ్ ట్రెనింగ్ ప్రారంభ కార్యక్రమం సెల్ట్ డైరెక్టర్ డా.ఆర్.మేఘనరావు అధ్యక్షతన జరుగగా రిజిస్ట్రార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు కేవలం తరగతి గదితో సరిపోదు నవీన మార్పులు గమనించాలని, నూతన అంశాలై పట్టుసాధించాలన్నారు. ఆంగ్ల భాషా నైపుణ్యంతో ఎక్కడైనా ముందుకు పోవచ్చునన్నారు. కార్యక్రమంలో సెల్ట్ సంచాలకులు డా.ఆర్.మేఘనరావు మాట్లాడుతూ విద్యార్థులకు నలబై రోజుల నిపుణులచే శిక్షణ, అసైన్మెంట్లు ఉంటాయన్నారు. వారి వారి సామర్థ్యాలను మూల్యాంకనం చేస్తామన్నారు. పవర్‌పాయింట్ ద్వారా యాక్టివిటిల ద్వారా రోల్‌ప్లే ద్వారా భాషానైపుణ్యాలు, పర్సనాలిటీ డెవలప్మెంట్ నిర్వహిస్తాం అన్నారు. ఉద్యోగులకు వారి పనిప్రదేశంలో కావాల్సిన భాషా పరిజ్ఞానం కొరకు సెపరేట్ మోడ్యుల్ చేస్తాం అన్నారు. ప్రజాసంబంధల అధికారి డా.వల్లాల పృధ్వీరాజ్ శిక్షణ కార్యక్రమాన్ని మోడ్యూల్ చేస్తారన్నారు. కార్యక్రమంలో డా.దీపాజ్యోతి, డా.భారవిశర్మ, డా.రవీందర్, కేశవరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీవర్గీకరణతో భవిష్యత్ తరాలకు ఉజ్వల భవిష్యత్

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 1 ప్రభాతవార్త :



కృష్ణమాదిగ నేతృత్వంలో 30ఏళ్ల ఎస్సీ వర్గీకరణ పోరాట ఫలితంగా రానున్న తరాలకు ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని ఎస్సీ, ఎస్టీ యూనివర్సిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంగాల ఎప్రామ్‌రాజ్ ఉద్ఘోదించారు. ఎస్సీ వర్గీకరణకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ చరిత్రలో సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జీల ధర్మాసనం ఎస్సీ వర్గీకరణకు పచ్చజెండా ఊపడం శుభాభినందనీయమని చెప్పారు. 30ఏళ్ల పాటు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్సీవర్గీకరణ పోరాటం నడిచిన మానవతావాదులు, సామాజిక ఉద్యమ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. తుదివిజయం మాదిగలకు దక్కడంపట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు.

## పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలి

పరకాల, ఆగస్టు 1, ప్రభాతవార్త

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటనారాయణ అధికారులను ఆదేశించారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిడివో పెద్ది అంజయ్యలుతో కలిసి పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించి గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వాహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు ప్రబలే ప్రమాదం ఉన్నందున మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పకడ్బంధీగా నిర్వహించాలని అన్నారు. గ్రామ ప్రత్యేక అధికారులు ప్రతి రోజు ఆయా గ్రామాలను తప్పకుండా సందర్శించి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. ఏపీయం క్రాంతి మాట్లాడుతూ మహిళా స్వశక్తి సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టామని అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మండలం నుండి బదిలీపై వెళ్లిన కామారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి రాజకుమారి, అలియాబాద్ కార్యదర్శి శైలజ, పోచారం కార్యదర్శి కవిత, మల్లక్కపేట కార్యదర్శి శైలజలకు మండల పరిషత్ ఆధ్వర్యంలో శాలువా మెమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్, కార్యాలయ పర్యవేక్షకులు శైలజ, ఎపివో ఇందిర, ఏపియం క్రాంతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుణ్యవతి, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు వెంకటలక్ష్మణ్, టెక్నికల్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలందించడమే టీఎస్పీడీసీఎల్ లక్ష్యం





**రైతుల క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం**
**మోటర్లకు ఎర్తింగ్, కెపాసిటర్లు బిగించాలి**
**టీఎస్పీడీసీఎల్ సిఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**

***వెంకటాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త :***
రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే టీఎస్పీడీసీఎల్ లక్ష్యమని సిఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రం లక్ష్మీపురంలో త్రీ ఫెజ్ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద పొలం బాట కార్యక్రమం సిజీఎం 2 జి. కిషన్, ఎస్ఈ మల్హూర్ నాయక్, డిఈ నాగేశ్వర్ రావులతో కలిసి గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఇక నుండి తమ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ అధికారుల చట్టూ తిరగాల్సిన అవసరం లేదని, సమస్యలు తెలుసుకోవడానికి అధికారులే రైతుల పొలాల వద్దకు వస్తారని ఆయన తెలిపారు. రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించడానికి టీఎస్పీడీసీఎస్ వినూత్న కార్యక్రమాలతో ముందుకు పోతుందని, అందులో భాగంగానే క్షేత్ర స్థాయిలో సమస్యల పరిష్కరించేందుకు రైతుల వద్దకే విద్యుత్ సేవలు తీసుకెళ్తుందని అన్నారు. పొలం బాట కార్యక్రమంలో విద్యుత్ అధికారులు నేరుగా పొలాల వద్దకు చేరుకొని రైతులను కలుస్తారని ఎన్పీడీసీఎల్ జిల్లా స్థాయి అధికారి ఎస్.ఈ, డీఈ, ఏడీఈ, ఏఈలు, విద్యుత్ సిబ్బంది మొత్తం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తారని ఆయన తెలిపారు. విద్యుత్ సరఫరా లో ఉన్న ఇబ్బందులు లో ఓల్టేజీ, హై ఓల్టేజీ విద్యుత్ సరఫరా, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లపై పడుతున్న భారం, తరచూ మరమ్మతులు వస్తున్నాయా ? ట్రాన్స్ ఫార్మర్లకు ఏబి స్విచ్ లు ఉన్నాయా ? ట్రాన్స్ ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకుంటారని సిఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి వివరించారు. మోటర్లకు ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవడం, కెపాసిటర్లు అమర్చుకోవడం, అతుకులు లేని సర్వీస్ వైర్ వినియోగం పై రైతులకు అవగాహన కల్పిస్తారని అన్నారు. రైతులు స్వంతంగా ఫ్యూజులు మారిస్తే జరిగే నష్టం, ప్రమాదంపై రైతులకు వివరిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ ఎంఆర్ టి సదానందం, ఏడీఈ ఆపరేషన్ స్వామి రెడ్డి, ఎస్పిఎం ఏడీఈ బి. సందీప్ పాటిల్, ఏఈ వెంకటాపూర్ ఎం. సురేష్, ఏఈ ఆపరేషన్ మల్లంపల్లి ఎన్, వేణుగోపాల్, సబ్ ఇంజనీర్ బి. సాంబ రాజు, సీనియన్ లైన్ ఇన్స్పెక్టర్ ఉదయ్ భాస్కర్, లైన్ ఇన్స్పెక్టర్ వి. సమ్మిరెడ్డి, లైన్ మెన్ ఎం. వేణు తదితర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వార్త కథనానికి స్పందన

**లక్ష్మీదేవిపేట పాఠశాలలో మరుగు దొడ్ల**
**ఏర్పాటుకు ముందుకు వచ్చిన ప్రియనేస్తం ట్రస్టు**



**వెంకటాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మరుగు దొడ్లు ఏర్పాటు చేసేందుకు ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పింగిలి నాగరాజు ముందుకు వచ్చారు. మరుగు దొడ్లు లేని పాఠశాల అనే శీర్షికన వార్త జిల్లా టాబ్లాయిడ్ లో కథనం ప్రచురితం కాగా ట్రస్టు వారు స్పందించారు. అందులో భాగంగానే గురువారం ఆయన పాఠశాలకు వచ్చి విద్యార్థులను, ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులకు మరుగు దొడ్లు లేని పరిస్థితిని వారి ఇబ్బందులను ప్రత్యక్షంగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యను అందించి వారి అభివృద్ధికి పాటుపడే సంకల్పం ఉపాధ్యాయులకు ఉంటే తాను ట్రస్టు ద్వారా చేయూతను అందిస్తానని ఆయన తెలిపారు. మరుగు దొడ్ల ఏర్పాటుకు ప్రణాళిక తయారు చేసి వీలైనంత త్వరలో నిర్మాణం చేపడుతానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి, గ్రామ పెద్దలు తండ రమేష్, కొండ తిరుపతి, కట్టకోళ్ల వెంకటేశ్, ఉపాధ్యాయులు పెండ్యాల సరేంద్రం, సాంబయ్య, బండి సురేష్, అంగన్ వాడీ టీచర్ మద్దెల సంధ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అకడమిక్ క్యాలెండర్ ప్రకారం పాఠశాలలను నిర్వహించాలి

**ములుగు డీఈఓ జి. పాణిని**



***ములుగు, ఆగస్టు 1, ప్రభాతవార్త :***
ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈఓ జి. పాణిని మరియు సెక్రటరీ సూర్య నారాయణ ఆధ్వర్యంలో 2024, 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి అకడమిక్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భగా డీఈఓ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండల విద్యా వనరుల కేంద్రాలకు అకడమిక్ క్యాలెండర్ పంపించడం జరుగుతుందని, అవి సమస్త యాజమాన్యాల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలకు సంబంధించిన సీఆర్పీల ద్వారా అందజేయబడుతాయని, దానిని అనుసరించి పాఠశాలలను నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండే ప్రణాళిక రూపొందించుకొని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి కార్యదర్శి సూర్య నారాయణ, డీఈఓ కార్యాలయ కో ఆర్డినేటర్లు మల్లారెడ్డి, సాంబయ్య, రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, ములుగు ఎంఈఓ సామల శ్రీనివాస్, డిసిఈబి బోర్డు సభ్యులు వినోద్ కుమార్, కార్యాలయ ఇంచార్జీ సూపరిండెంట్ సతీష్, డిసిఈబి సహాయ కార్యదర్శి విక్రం రాజ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు ఔదార్యాం

**కేరళ వయనాడ్ బాధితులకు**
**రూ. 2 లక్షలు అందించిన పైడాకుల**
**రూ. 50 వేలు అందించిన బానోతు**

**ములుగు, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి వర్యులు డా. సీతక్క పిలుపు మేరకు ప్రకృతి విపత్తు ద్వారా భయంకరంగా వర్షాలు కురువడం తో కేరళ వయానాడ్ లోని ప్రజల పరిస్థితి సర్వం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నందున కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ రూ. 2 లక్షల చెక్కును మంత్రి సీతక్కకు అందజేశారు. అదే విధంగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్ రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.



# ములుగు వార్త

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**
**పీహెచ్ సి వైద్యులు డా. చీర్ల శ్రీకాంత్**



**వెంకటాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. చీర్ల శ్రీకాంత్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట, వెంకటేశ్వర్ల పల్లె గ్రామాలలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి 80 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి రక్త పరీక్షలు చేసి మందులను అందజేశారు. అనంతరం ఇంటింటి ఫీవర్ సర్వేను చేపట్టారు. ఈ సందర్భంగా డా. శ్రీకాంత్ మాట్లాడుతూ గత నెల రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ఇంటి పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, నీరు నిలువ ఉంటే దోమలు పెరిగి వాటితో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వస్తాయని అన్నారు. ఏమైనా అనారోగ్య సమస్యలు తెలెత్తితే వెంటనే స్థానిక ఆరోగ్య ఉపకేంద్రంకు వెళ్లాలని, పరిస్థితి మరింత విషమంగా ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డా. చందన, డా. అనిత, పిహెచ్ఎన్ఓ శోభ, హెచ్ వి పుష్పకుమారి, ఏఎన్ఎంలు శోభారాణి, కనకలక్ష్మీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన విద్యుత్ అందించాలి

**టిజిఎన్ పిడిసిఎల్ సిఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**



ములుగు, ఆగస్టు 1, ప్రభాతవార్త : ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అయ్యేలా అధికారులు కృషి చేయాలని టీజీఎన్ పీడీసిఎల్ సిఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ సమావేశం మందిరంలో విద్యుత్ అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కు సంబంధించిన అంతరాయాలు లేకుండా చూడాలని ప్రజలకు అందుబాటులో ఉండి విద్యుత్ అందే విధంగా చూడాలని తెలిపారు. లైన్లను స్ట్రెంథన్ చేయాలని, ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోకుండా చూడాలని రెవెన్యూ కలెక్షన్ చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిజిఎం మధుసూదన్, కిషన్, అశోక్, రాజు చౌహాన్, సదర్ లాల్, ఎస్.ఈ మల్హూర్ నాయక్, డీఈ నాగేశ్వర్ రావు, సదానందం, జిల్లా పరిధిలోని ఏడీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**కేసముద్రం, ఆగస్టు 1, ప్రభాతవార్త** కేసముద్రం పట్టణంలోని కిష్టాపురం ప్రాంతానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు కిరణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు బియ్యంతో పాటు నెలకు సరిపడ నిత్యావసర సరుకులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి అశోక్, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, రాము, శ్రీనివాస్, రాంచందర్, శ్రీను, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అమృతంకన్నా విలువైనవి "అమ్మ పాలు "

**ముర్రుపాలు బిడ్డకు సంజీవని**

**తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించాలి**

**రాగి జావ బాలికల్లో రక్త హీనత తగ్గిస్తుంది**

**తల్లిపాల వారోత్సవాల్లో జిల్లా సంక్షేమాధికారిణి**

*ఏటూర్‌నాగారం, ఆగస్టు 01, ప్రభాతవార్త:*

అమృతం కన్నా విలువైనవి అమ్మ పాలు అని, ముర్రు పాలు బిడ్డకు సంజీవని అని ములుగు జిల్లా సంక్షేమాధికారిణి స్వర్ణలత లెనినా అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని బెస్తవాడ -1 మరియు నేతాజీ నగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్వర్ణలత లెనినా హాజరై మాట్లాడుతూ ఆగస్టు 1 వ నుండి 7వ తేదీ వకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. తల్లిపాల ఆవశ్యకతపై గర్భిణీ స్త్రీలకు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తల్లి



పాలలలో ప్రోటీన్లు, రోగ నిరోధక శక్తిని పెంచే గుణముంటుందని, తలి పాలతో పిల్లలకు శ్వాస కోశ వ్యాధులు, చర్మ వాధ్యులు, అలర్జీ నుండి రక్షిస్తాయని అన్నారు. బిడ్డ పుట్టినప్పటి నుండి 6 నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే అందించాలని , ఆరు నెలల నుండి 2 సంవత్సరాల వరకు బిడ్డకు అందించే అధనపు ఆహారంపై అవగాహన కల్పించాలని సూచించారు.

# ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## న్యూట్రీషనల్ డ్రింక్ రాగిజావపై స్పెషల్ డ్రైవ్

*ఏటూర్‌నాగారం, ఆగస్టు 01, ప్రభాతవార్త:*

అంగన్‌వాడీ కేంద్రాలకు మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ ఆదేశాలతో ఏటూర్‌నాగారం ప్రాజెక్టులోని 206 అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రత్యేకంగా 1 కేజీ రాగి జావ పౌడర్ మరియు 1 కేజీ బెల్లంపొడి తెలంగాణ ఫుడ్స్ వారి సహకారంతో శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు కర్నాటక వారు తెలంగాణలోని 3 వేల అంగన్‌వాడీ కేంద్రాలకు సాంపిల్ డ్రైవ్ కింద సప్లయ్ చేశారన్నారు. ఈ సందర్భంగా బెస్తవాడలోని అంగన్‌వాడీ కేంద్రం, నేతాజీ నగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో న్యూట్రిషన్ డ్రింగ్ రాగిజావ పై స్పెషల్ డ్రైవ్ ద్వారా పిల్లలకు రాగి జావ అందజేశారు. రాగి జావతో శారీరక మరియు మానసిక ఎదుగుదలలో మంచి మార్పులు వస్తాయని, బాలికల్లో రక్త హీనత తగ్గించే విధంగా ఈ మిశ్రమం ఉపయోగపడుతుందని స్వర్ణలత లెనినా అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ అప్రీమ్, అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, సరోజ, శ్రీలత, తరంగిణి, విజయ నిర్మల, స్వర్ణలత, సోమలక్ష్మి, సఖీ కేర్ వర్కర్ మౌనిక, ఆశా వర్కర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు చారిత్రాత్మకం

**హర్షం వ్యక్తం చేసిన మాదిగలు**

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 01, ప్రభాతవార్త:** దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ తీర్పు వెలువరించిన నేపథ్యంలో మాదిగలు హర్షం వ్యక్తం చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల ఇంచార్జి ఎంపెల్లి శంకర్ మాదిగ మరియు మండల అధ్యక్షులు లక్ష్మణ్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలోగల డా. బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి మాదిగ మాట్లాడుతూ ఎస్సీలను ఎ.బి,సి,డి లుగా వర్గీకరణ చేయడం కోసం మంద కృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా అలుపెరగని సుదీర్ఘ పోరాటాల ఫలితమే ఈ తీర్పు అని హర్షం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే



ఆ దిశగా చర్యలు తీసుకోవాలని , తద్వారా విద్య, ఉద్యోగ అవకాశాల్లో యువతకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వావిలాల నర్సింగరావు, వావిలాల పోశయ్య, వావిలాల చిన్నయల్లయ్య, కర్నె సత్యం, ఎంపెల్లి లక్ష్మయ్య, ఆదివాసీ హక్కుల పోరాట సమితి నాయకులు పోడెం కృష్ణ ప్రసాద్, రాష్ట్ర నాయకులు కొమరం ప్రభాకర్, కొట్టె రవి, వావిలాల సాంబశివరావు, పడిదల సతీష్, వావిలాల జనార్ధన్, ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

**యువత సధ్వినియోగం చేసుకోవాలి: ఎస్ఐ**

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 01, ప్రభాతవార్త:** ఏటూర్‌నాగారం పోలీస్‌ల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించ తలపెట్టనున్నట్లు ఈటోర్న మెంట్‌లో అన్ని గ్రామాల యువత పాల్గొనాలని ఆసక్తి కలిగిన యువత తమటీమ్ మెంబర్స్‌తో ఆగస్టు 1 నుండి 3వ తేదీ వరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎస్ఐ తాజుద్దీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతితోపాటు ములుగు జిల్లాలో జరిగే జిల్లాస్థాయి మెగా టోర్ని నందు అవకాశం ఉంటుందని యువత ఈ అ వకాశాన్ని సధ్వినియోగం చేసు కోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9000936834, 8712670090 నెంబర్లను సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు.

# పేదల సమస్యలు పరిష్కరిస్తూ కాంగ్రెస్ అండగా ఉంటుంది





**ఎల్. నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు**

**రాధారపు సంజీవ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు**

**ఏజెన్సీ గ్రామాల్లో పేదల పక్షాన కాంగ్రెస్ నిలబడుతుంది**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్**

*మేడారం,ఆగస్టు 01, ప్రభాతవార్త:*

ఏజెన్సీ ప్రాంతంలోని పేద ప్రజల సమసల్యను పరిష్కరిస్తూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ అన్నారు. మండలంలోని కాటాపూర్ గ్రామస్తులు మాజీ సర్పంచ్ ఎల్. నర్సయ్య తల్లి ఇటీవల మృతి చెందారు. గురువారం ఆమె దశదిన కర్మకు బొల్లు దేవేందర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాన్ని పరామర్శిచి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఇదే గ్రామంలోని రాధారపు సంజీవ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించి ఆర్థిక సాయంచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెనీన గ్రామాల్లో దుర్భరంగా జీవిస్తున్న పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఏ గ్రామంలో నైనా సమస్యలున్నట్లయితే తమ దృష్టికి తీసుకొచ్చినట్లయితే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం పేద ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మృతుల కుటుంబాలను పరామర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల కో ఆప్షన్ మెంబర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి. ముజాఫర్ హుస్సేన్, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్, పులి రవి, పల్నాటి సత్యం, మద్దూరు రాజు, పల్లూరి నాగార్జున,బండారు చంద్రయ్య, మేడిశెట్టి ఆనందం, గోపాల్‌రావు, చిటమట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు సీఎం బేషరుతుగా క్షమాపణ చెప్పాలి

**-బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి సాంబరాజు జ్యోతి**

*పరకాల, ఆగస్టు 1, ప్రభాతవార్త*



అసెంబ్లీ సాక్షిగా మహిళ శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి సునీత లక్ష్మారెడ్డిలను దూషించిన ముఖ్యమంత్రికి మహిళల పట్ల గౌరవం లేదని వెంటనే క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సాంబరాజు జ్యోతి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నో పార్టీలు మారిన రేవంత్‌రెడ్డి ఒక్క పార్టీ మారిన సబితమ్మను విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని అన్నారు. మహిళా కంట కన్నీరు ఒలికితే రాజ్యాలే పోయాయని తస్మాత్ జాగ్రత్త అని జ్యోతి హెచ్చరించారు. మహిళలకు ఇచ్చిన హామీలు ప్రతి మహిళకు 2500 గ్యాస్ సబ్సిడీ, యువతకు, స్కూటీలు, బాలింతలకు కేసిఆర్ కిట్టు, స్వయం ఉపాధి అవకాశాలు అంటూ ఓట్లు దండుకొని ఒక్క హామీ కూడా అమలుపర్చకుండా మహిళలను అవమానపరిచింది నిజం కాదా అని ప్రశ్నించారు. పదేండ్ల మహిళలను భద్రత లేదని, అత్యాచారాలు పెరిగిపోయాయని ఒక్క రోజు రాష్ట్రంలో మూడు లైంగిక దాడులు మహిళలపై జరిగాయని వనస్థలిపురంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌పై సామూహిక అత్యాచారం, నల్గొండ జిల్లా శౌలిగౌరారంలో దివ్యాంగ మహిళపై లైంగికదాడి ట్రావెల్స్ బస్సులో మహిళపై డ్రైవర్ లైంగిక దాడి జరుగుతుంటే చర్యలు తీసుకోకుండా ఉండడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి అవమానాన్ని కొనసాగింపుగా డిప్యూటి సీఎం బట్టి విక్రమార్క ఏ ముఖం పెట్టుకొని అసెంబ్లీకి వచ్చారని అనడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వెంటనే అసెంబ్లీ బహిరంగంగా ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని సాంబరాజు జ్యోతి డిమాండ్ చేశారు.

# ఏజెన్సీ అడవుల్లో అలజడి ...?

**వారోత్సవాలతో ఎరుపెక్కిన ఏజెన్సీ అడవులు**

**ములుగు జిల్లాలోకి మావోయిస్టులు ప్రవేశించినట్లు ఇంటలిజెన్స్ హెచ్చరిక**

**మారు మూల గ్రామాలకు నైటాల్ట్ బస్సులు రద్దు, స్టేషన్‌లో నిద్ర**

**ప్రధాన రహదారుల్లో పోలీసులు వాహనాలు తనిఖీ**

**మేడారం,ఆగస్టు 01, ప్రభాతవార్త:** ఏజెన్సీ అడవుల్లో అలజడి మొదైలంది. వారం రోజులుగా మావోయిస్టుల వారోత్సవాలు ప్రారంభమైయ్యాయి. వారోత్సవ సంస్మరణ సభలను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ క్రమంలో గోదావరి దాటి ఏజెన్సీ అడవుల్లోకి మావోయిస్టులు ప్రవేశించారని, ఇంటిలిజెన్సీ పోలీసులు హెచ్చరించారు. ఈ క్రమంలో జిల్లా పోలీసులు అప్రమత్తమై అన్ని ప్రధాన రహదారులను నిర్భంధం చేశారు. అంతే కాకుండా వారోత్సవాల చివరి రోజున మావోయిస్టుల ప్రతి కార చర్యలకు పాల్పడే అవకాశాలున్నాయని ఇంటలిజెన్సి పోలీసులు హెచ్చరించిన క్రమంలో ములుగు జిల్లా ఎస్పీ ప్రేత్యక బలగాలను మోహరించారు. జాతీయ రహదారితోపాటు అన్ని మండల కేంద్రాల్లోని ప్రధాన రోడ్లను విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఒక వైపు నక్సల్స్ మరో వైపు పోలీస్ బలగాలు ఇరు వర్గాలతో ఏజెన్సీ ప్రాంతంలో అలజడి మొదలైంది. ఏది ఏమైనప్పటికీ వారోత్సవాలకు ఇంకా రెండు రోజులు ఉండగా, భయం గుప్పెట్లో ప్రజలు బిక్కు బిక్కు మంటున్నారు.





# షెడ్యూల్డ్ తెగల ప్రజల సమస్యలను పరిష్కరించాలి

**-జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్**

*మహబూబాబాద్,ఆగష్టు1,ప్రభాతవార్త*

షెడ్యూల్డ్ తెగల ప్రజలకు సంబందించిన సమస్యలపై అధికారులు దృష్టి పెట్టి సాధ్యమైనంత వరకు పరిష్కారం చేయాలని జాతీయ ఎస్.టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్ అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే పలు సంక్షేమ పథకాలు సక్రమంగా అందేవిధంగా ప్రణాళికలను రూపొందించాలన్నారు. ఈ





కమిషన్‌కు ఎదైనా కేసును విచారించే విషంలో సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయని ఏ చిన్న సమస్యను నిర్లక్ష్యం చేయరాదన్నారు. అదేవిధంగా జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులు ఇబ్బంది పడకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో భూ సమస్యలు ఎదుర్కొంటున్న గిరిజనుల సమ్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో వెలసిన మద్యం, బెల్టుషాపులపై ఎక్సైజ్ శాఖ కఠినంగా వ్యవహరించాలన్నారు. మెడికల్ కాలేజి నిర్మాణంలో భూమి కోల్పోయిన భూ నిర్వాసితుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని అన్నారు. విద్యాశాఖలో ఉన్న పలు సమస్యల పరిష్కారం కోసం పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం జిల్లాలోని పలు మండలాల పిటిషనర్లు హుస్సేన్‌నాయక్‌కు సమస్యలతో కూడిన ధరఖాస్తులు అందజేశారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డివో అలివేలు, జెడ్పి సీఈవో నర్మద, డియంహెచ్‌వో కళావతిబాయి, డిఈవో రామారావు, జిల్లా హార్టికల్చర్ అధికారి మరియన్న, మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఏడి సర్వే ల్యాండ్ అధికారి నర్సింహమూర్తి, మెప్మా డియంసి విజయ ఆయా జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటి నుండి వ్యర్థాల సేకరణ పక్కగా జరపాలి

**-పారిశుద్ధ్య కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రత్యేక టీములు ఏర్పాటు చేయాలి...**

**-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి...**

**-టెలికాన్ఫరెన్స్‌లో అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ప్రతి ఇంటి నుండి తడి,పొడి వ్యర్థాలు సేకరణ పక్కగా జరపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పంచాయతీ, మున్సిపాల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి ఇళ్ళలలో నుండి వ్యర్థాలు సేకరణ, స్వచ్ఛ వాహనాలకు జీపీఆర్‌ఎస్ ఏర్పాటు, సురక్షిత మంచినీటి సరఫరా, అంటు వ్యాధులు నియంత్రణ చర్యలు, వన మహోత్సవం, యానిమల్ బర్త్‌కేర్ యూనిట్ అందుబాటులోకి తేవడం తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, వైద్య, విద్యా, ఆర్‌డబ్ల్యూఎస్, డిఆర్డీఏ, ఇరిగేషన్, ఎంపిడివోలు, ఎంపివోలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు ప్రత్యేక టీములు ఏర్పాటు చేసి రేపటిలోగా టీములు వివరాలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీ స్థాయిలో గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్‌ఎం, ఆశా, మహిళా సంఘాలు, యువతతో టీములు ఏర్పాటు చేయాలని డిపిఓకు సూచించారు. అలాగే మున్సిపల్ స్థాయిలో వార్డు ప్రత్యేక అధికారి, వార్డు అధికారి, మెప్మా రిసోర్స్ పర్సన్, కౌన్సిలర్లతో టీములు ఏర్పాటు చేయాలని మున్సిపాల్ కమిషనర్‌కు సూచించారు. రేపటిలోగా గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డులో టీములు ఏర్పాటు జాభితా అందచేయాలని తెలిపారు. మున్సిపాలిటీలో వర్మికంపోస్టు జరగడంలేదని వారం రోజుల్లో వర్మీ తయారు ప్రక్రియ ప్రారంభం కావాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. కుక్కల వృద్ధి నియంత్రణ చర్యల్లో భాగంగా కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహణకు యానిమల్ భర్త్‌కేర్ యూనిట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు. కుక్కలు సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో తక్షణమే చర్యలు చేపట్టి నియంత్రణ శాస్త్ర చికిత్సలు చేపట్టాలని పశు సంవర్థక శాఖ అధికారులను ఆదేశించారు. ముందస్తు రక్షణ చర్యల్లో భాగంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుధ్య కార్యక్రమాలు, మొక్కలు నాటే అంశాలపై పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు వ్యాసరచన, వ్రకృత్వ పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. అంటు వ్యాధులు నియంత్రణలో సురక్షిత



మంచినీటి సరఫరా అత్యంత ప్రధానమని, మంచినీటి వనరులను నెలలో మూడు దఫాలు క్లోరినేషన్ చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అన్ని శాఖల సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. వనమహోత్సవంలో బాగంగా కేటాయించిన లక్ష్యం మేర అన్ని శాఖలు మొక్కలు నాటాలని అలాగే పంచాయతీ, మున్సిపాల్ స్థాయిలో ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ చేయాలని ఆదేశించారు. మొక్కలు జియా ట్యాగింగ్ చేయాలన్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటిలో శ్రమదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించి పరసరాలను పరిశుభ్రం చేయాలని ఈ కార్యక్రమంలో యువతను, గ్రామ పెద్దలను, మహిళా సంఘాలను భాగస్వాములను చేయాలని ఆయన స్పష్టం చేశారు. పల్లె ప్రకృతి వనాలలో వ్యర్థాలు, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని పరిశుభ్రం చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఎంపీడీవోలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణపై నివేదికల అందజేయాలని డిపిఓ, మున్సిపల్‌కమిషనర్‌ను ఆదేశించారు. మండల, మున్సిపాల్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి కార్యక్రమాల నిర్వహణకు సన్నద్దం చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఇంటింటి సర్వేలో భాగం జరుగుతున్న సర్వేలో జ్వరాలు ప్రబలిన ప్రాంతాల్లో అత్యవసర వైద్య క్యాంపులు ఏర్పాటు చేసి వ్యాధులు నియంత్రణకు తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. గత సంవత్సరం వ్యాధులు ప్రబలిన ప్రాంతాలను గుర్తించి ముందస్తు వ్యాధి నియంత్రణకు రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. గ్రామ, మున్సిపల్ స్థాయిలో కార్యక్రమాలు పకడ్బందీ నిర్వహణకు కార్యచరణ ప్రణాళికలు సిద్దం చేయాలని డిపిఓను, మున్సిపాల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణరావు, డిఆర్డిఓ నరేష్, జిల్లా వైధ్యాధికారి డా. మధుసూదన్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర రావు, ఇరిగేషన్ అధికారులు, అన్నిమండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త*

హన్మకొండలోని నయీంనగర్ నాలా బ్రిడ్జి, కాజీపేట ప్రాంతంలోని ఫాతిమా ఆర్‌ఓబి బ్రిడ్జి నిర్మాణ పనులను స్థానిక వరంగల్ (పశ్చిమ) ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, నగర్ మేయర్ గుండు సుధారాణిలు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం అధికారుల పర్యవేక్షణ ఉండాలని, మిగిలిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఇన్‌చార్జి ఎస్‌ఈ రాజయ్య, ఆర్అండ్‌బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ సాధన సర్వే పరీక్ష సన్నాహక శిక్షణ

*మహబూబాబాద్ రూరల్,ఆగష్టు1,ప్రభాతవార్త*




మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ సాధన సర్వే పరీక్ష ఒకరోజు శిక్షణను నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఎంఈవో పూల్‌చంద్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే జాతీయ సాధన సర్వే పరీక్షను సులభంగా ఎదుర్కొవడానికి విద్యార్థిని విద్యార్థులను సన్నదం చేయాలని ఉపాద్యాయుని ఉపాద్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ ఆజాద్ చంద్రశేఖర్, ఎస్ఆర్‌పి వీరన్న, ఆర్పిలు విద్యాసాగర్, నాగరాజు, రవిలు పాల్గొన్నారు.

## ఏకలవ్య గురుకుల విద్యాలయ అభివృద్ధికి కృషిచేస్తా

**-జాతీయ ఎస్టికమిషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్**

*కురవి,ఆగష్టు1,ప్రభాతవార్త*



మండలకేంద్రంలో ఉన్న ఏకలవ్య గురుకుల విద్యాలయ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. గురువారం ఏకలవ్య గురుకుల పాఠశాలను సందర్శించి పరిసర ప్రాంతాలు, డార్మెటరిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థినిలు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. గురు కులంలో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకోస్తే పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఆర్డివో, ఎంపిడివో, తహశీల్దారు, అధికారులు పాల్గొన్నారు.

## గణిత పుస్తకం ఆవిష్కరించిన కలెక్టర్

**రచయిత మురళీధర్‌కు అభినందనలు**

*ములుగు, ఆగష్టు 1, ప్రభాతవార్త :*



ములుగు మండలం పత్తిపల్లి ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు సుతారి మురళీధర్ రచించిన ఎన్రిచ్‌మెంట్ ఇన్ బేసిక్ ఆపరేషన్స్ ఆఫ్ మ్యాథమెటిక్స్ అనే పుస్తకాన్ని ములుగు కలెక్టర్ దివాకర టి.ఎస్ గురువారం తన ఛాంబర్‌లో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి ప్రాథమిక దశ నుండే గణితం పైన పట్టు సాధించాలన్నారు. పుస్తక రచయిత మురళీధర్ మాట్లాడుతూ గణితంలోని చతు ర్విద ప్రక్రియలు నేర్చుకోడానికి ఈ పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సంఖ్యల, భిన్నాల, దశంశాల, కరెన్సీ, ద్రవాల, సమ యం, దూరం, భారం, బీజీయ సమాసాల, పూర్ణాంకాల వంటి 10 అంశాల్లో కూడిక, తీసివేత, గుణకారం, బాగాహారం వివరంగా వ్రాయడం జరి గిందని తెలిపారు. యూపి, హైస్కూలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే సెల్ఫ్ లెర్నింగ్ మెటీరియల్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఏ. రాజు, వి. శ్రీనివాస్, పి.వి శ్రీనివాస్, ఎన్. రజిత, టి. సుమతి పాల్గొన్నారు.

## అనాధ పిల్లాలకు ఆర్థిక సహాయం

*ప్రభాతవార్త కన్నాయిగూడెం*

ముప్పనపల్లి సహాయనిధి అధ్వర్యంలో మల్కపల్లి గ్రామనికి చెందిన అనాధ పిల్లాలకు 5000 రుపాయల ఆర్థిక సహాయం చేసారు.గత నెల రోజుల క్రితం మల్కపల్లి గ్రామనికి చెందిన పదేం లక్ష్మయ్య అత్మహత్య చేసుకున్నా సంగతి తెలిసిందే,అతనికి 10 సంవత్సరాలలోపు ఐదుగురు చిన్న పిల్లాలు ఉన్నారు.వారి కుటుంబం చిన్నాబిన్నామై,తినడానికి బియ్యంలేని పరిస్థితిని గమనించిన ముప్పనపల్లి సహాయనిధి వారు అర్థిక స హాయం చేసారు.ఈ కార్యక్రమంలో అబ్బు సతిష్,తిప్పనపల్లి విజయ్,రాజు,నామని మురళి, శివారాం,నరసింహరావు తదితరులు పాల్గోన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

*వరంగల్ క్రైమ్, ఆగష్టు 01, ప్రభాతవార్త :*

యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు. గంజాయి మరియు ఇతర కెనాట్ పదార్థాల వినియోగం పట్ల కలిగే నష్టాలపై కేయుసి పోలీస్ స్టేషన్ పరిధిలోని కిట్స్ కళాశాలలో డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ మత్తుపదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని. ఈ ప్రమాదం భారిన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని. కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాలు సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యను సాధించడం ఓ కలగానే మిగిలి పోతుందని. కొంత మంది వ్యక్తులు తమ డబ్బు సంపాదన కోసం గంజాయి లాంటి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతోందని. ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యువత బలికావద్దని. ఎన్నో ఆశలతో మిమ్మల్ని ఉన్నత చదువులు చదివించి మీ బంగారు భవష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఎలాంటి వేదనకు గురౌవుతున్నారు. ప్రతి ఒక్కరు మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించండి. మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాలు, ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయని యువత గ్రహించాలని. అలాగే మీతోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహన కల్పించాలని ప్రధానంగా గంజాయి లాంటి మతుత పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వ




ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తోందని. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కడైనా మత్తు మదార్థాలు సేవిస్తున్న, రవాణా, విక్రయాలు పాల్పడుతున్న వారిపై పట్టుకోవడే ఈవిభాగం ప్రత్యేకతని, ఎవరైన మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన 8712584473కు సమాచారం అందిండం ద్వారా వారిపై తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని. పెద్ద ఎత్తున గంజాయి సమాచారం అందించిన వారికి నగదు పురస్కారం కూడా అందజేయ బడుతుందని. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా వుంచడబడుతాయని మనందరం గంజాయి రహిత కమిషనరేట్‌గా మారుద్దామని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమానం చేయించడంతో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన వాల్ పోస్టర్లను పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, హనుమకొండ ఎసిపి దేవేందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, నార్కోటిక్ విభాగం ఏసీపీ సైదులు, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి, కె.యూ.సి. ఇన్స్‌పెక్టర్ సంజీవ్, నార్కోటిక్ విభాగం ఇన్స్‌పెక్టర్ సురేష్ తో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేయాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

*వరంగల్ క్రైమ్, ఆగష్టు01, ప్రభాతవార్త :*

రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకై అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అదికారులకు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్యక్షతన రోడ్డు భద్రత సమావేశాన్ని గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డా॥ సత్య శారద, హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డా॥ అశ్వని తానాజీ, వాకాడతో పాటు ట్రాఫిక్ పోలీసులు, విద్యుత్తు, మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి అగ్నిమాపక, రోడ్డు రవాణాకు చెందిన అధికారులు పాల్గొన్న సమావేశంలో ముందుగా ట్రైసిటి పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ అధిగమించేందుకు ప్రధానంగా వున్న సమస్యలపై ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పద్ధతి అధికారులకు వివరించారు. ఇందులో ప్రధానంగా నగరంలో ఏడు ప్రదేశాల్లో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు, రోడ్లపై పనిచేయని కరెంటు స్తంబాల తొలగింపు, పుట్టినరోజు ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన వ్యాపారస్తులు ఏర్పాటు, ప్రచార బోర్డులతో పాటు, నగరంలో ఇరువైకి పైగా ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌తో ప్రధాన రోడ్లను ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారాలకు తొలగింపు, వ్యాపార సముదాయాల్లో సెల్లారులో వ్యాపారం నిర్వహించకుండా కేవలం వాహనాల పార్కింగ్ కోసం వినియోగించేలా చర్యలు, పది ప్రధాన జంక్షన్లలో వున్న పాత సిగ్నల్స్ తొలగించడం, అదే విధంగా కొత్తగా రద్దిగా ఉంటున్న మరో తొమ్మిది జంక్షన్లలో నూతన సిగ్నల్స్ ఏర్పాటు ప్రమాదంగా మారిన రోడ్లుపై పడిన గుంటల మరమ్మత్తులు సిగ్నల్స్‌పై ఉన్న తీగల తొలగించాల్సిందిగా పోలీస్ కమిషనర్ కలెక్టర్లు,



మున్సిపల్ కమిషనర్ సూచించారు. పోలీస్ కమిషనర్ చేసిన సూచనలపై ఇరువురు కలెక్టర్లు సప్రందిస్తూ పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ కోసం శ్రమించే ట్రాఫిక్ పోలీసులు వారి సూచనల మేరకు చర్యలు చేపట్టడం ద్వారా వాహనదారులు క్షేమంగా, త్వరితగతిన వారి గమ్యస్థానాలకు చేరుకుంటారని తెలిపారు. ఈ సమావేశంలో డీసీపీలు రవీందర్, షేక్ సలీమా, డి.టి.ఓ. పుప్పాల శ్రీనివాస్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, తిరుమల్, దేవేందర్ రెడ్డి, నందిరామ్ నాయక్ తోపాటు ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఆర్.బి. విద్యుత్తు, అగ్నిమాపక విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. క్షేత్ర స్థాయిలో ట్రాఫిక్ సమస్యలు పరిశీలించిన అధికారులు. వరంగల్ పోలీస్ కమిషనర్‌తో పాటు హనుమకొండ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లు అశోక్ జంక్షన్ వద్ద పార్కింగ్ స్థలం ఏర్పాటుతో పాటు, అదాలత్‌జంక్షన్‌లో సిగ్నల్స్‌పై వున్న తీగలను పరిశీలించారు.

# చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కరం

## -జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కరమని, అప్పుడే పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు పట్టించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్‌తో కలిసి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలింతలు, డాక్టర్లు, స్టాఫ్ నర్సులక తల్లిపాలు పట్టించడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటి నుంచి ఏడో తేది వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనే, ప్రతీ అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించి బిడ్డలకు ముర్రు పాలు పట్టించడం వల్ల కలిగే ప్రయోజనాలపై బాలింతలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు. పట్టించడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని, చిన్నారులకు కచ్చితంగా ఆరు నెలల వరకు తల్లి పాలు తాగించాలని, తర్వాత తల్లి పాలతోపాటు, అదనంగా నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని పేర్కొన్నారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తల ద్వారా గ్రామ స్థాయిలో బాలింతలకు తల్లి పాల వల్ల కలిగే బిడ్డకు కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ నవీన్, పి.ఓ.ఎం.హెచ్.ఎన్ డాక్టర్ శ్రీదేవి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.







# యన్.హెచ్. 163 పై కమ్ముకున్న చీకట్లు

**- కారు చీకట్లు కమ్ముకున్న పసర చౌరస్తా...**

**- జిల్లాలో ప్రధాన కూడలలో వెలగని దీపాలు...**

*ములుగు జిల్లా, ఆగష్టు 01, ప్రభాతవార్త :*




ములుగు జిల్లాలో ములుగు జిల్లా కేంద్రం నుండి పసర గ్రామం వరకు జాతీయ రహదారిపై ఉన్న సెంట్రల్ లైటింగ్ కారు చీకట్ల నడుమ చిన్నబోయింది. జాతీయ రహదారిపై ఉన్న లైట్స్‌కి లక్షలు వెచ్చించినా... నిర్వహణ లోపం కారణంగా ఫలితం శూన్యం అని ప్రజలు అంటున్నారు. నిత్యం జిల్లా అధికారులు ఇదే రహదారిపై ప్రయాణిస్తున్న సంబందిత శాఖ అధికారులు ఈ అంశంపై దృష్టి సారించకుండా చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినబడుతున్నాయి. పసర చౌరస్తా ప్రాంతంలో నిత్యం పలు గ్రామాలకు రాకపోకలకు అండగా ఉండి నిలయం చౌరస్తాలో సెంట్రల్ లైటింగ్ లేకపోవడంతో జులై మాసంలో టూవీలర్ బైకులు మరియు త్రీవల్ మరియు లారీలు రహదారులపై యాక్సిడెంట్లు జరిగిన సందర్భాలు ఉన్నాయి. అదేవిదంగా చీకటి అయిన సందర్భాలలో గేదెలు, ఆవులు కనిపించని ఎడల వచ్చి వెళ్లే వాహనాలకు తగలడంతో ప్రమాదాలకు గురవుతున్నాయి. కొన్ని కొన్ని సందర్భాలలో మృత్యువాత పడుతున్నాయి. నేషనల్ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రజల నుంచి ఆరోపణలు ఉన్నాయి. మేడారం వచ్చే ప్రయాణికులు రాత్రిపూట వెలుతురు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారిపై ఉన్న లైట్ల నిర్వహణ సరిగా లేకపోవడంతో పసర ప్రధాన కూడలిలో తీవ్ర అంధకారం నెలకొంది. వీధి దీపాలు సరిగా వెలగపోవడంతో రాత్రి వేళల్లో పాదచారులు ఇబ్బందులు పడుతుండగా, మహిళలు బయటకు రావడానికి జంకుతున్నారు. జిల్లాలో పలు ప్రధాన కూడళ్లలో లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన హైమాస్ట్, మిని హైమాస్ట్ లైట్లు చాలా వరకు పని చేయడం లేదు. ఒక వేళ ఎక్కడైనా పని చేసినా అవి ఒక వైపు పని చేస్తే మరోవైపు పనిచేయకుండా ఉంటున్నాయి. ఇలా ములుగు జిల్లా కేంద్రం మొదలుకొని జంగాలపల్లి, జవహర్ నగర్, మచ్చాపూర్, చాల్వాయి గోవిందరావు పేట, పసర గ్రామాల పరిధిలో ప్రధాన రహదారులపై వీధి దీపాల నిర్వహణ నిర్లక్ష్యంగా ఉందని ప్రజలు అంటున్నారు. ఈ విషయమై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# మేయర్‌ను కలిసిన డిప్యూటీ కమిషనర్, పన్నుల అధికారి

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ఆగష్టు 01, ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా బల్దియా ప్రధాన కార్యాలయంలో గురువారం పదవీ బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్, డిఇ రాజ్ కుమార్, టెక్నికల్ ఆఫీసర్ గౌతమి తదితరులు నగర మేయర్ గుండు సుధారాణిని మర్యాద పూర్వకంగా కలిశారు. పూలమొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ వారికి శుభాకాంక్షలు తెలిపి సమర్ధవంతంగా విధులు నిర్వహించి ఉత్తమ అధికారులుగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.





# బతుకమ్మకుంట తలమానికంగా నిలుస్తుంది

**- నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలి**

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :*

జిల్లాకేంద్రానికి బతుకమ్మకుంట తలమానికంగా నిలుస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. వనమహోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని మున్సిపల్ పరిధి 2వ వార్డులో



ఉన్న బతుకమ్మ కుంటను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి మున్సిపల్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునతో కలిసి మొక్కను నాటారు. అనంతరం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ నాటిన ప్రతీ మొక్కను సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాకేంద్రానికి బతుకమ్మ కుంట తలమానికగా నిలుస్తుందని, ప్రకృతి ఒడిలో అహ్లాదకరంగా చక్కని వాతావరణంతో పర్యాటకులను ఆకర్షిస్తూ పచ్చదనంతో నిండుకొని ఉన్నందున ప్రజలు తమ కుటుంబ సభ్యులతో సందర్శిస్తూ ఉంటారని, వివిధ ఆకర్షణీయమైన రంగురంగుల పూల మొక్కలను కూడా విరివిగా నాటి పార్కును తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీవర్గీకరణ మీద సుప్రీం తీర్పు చారిత్రాత్మకం

*రఘునాథపల్లి/బచ్చన్నపేట, ఆగస్టు1 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందుకు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాదిగ అమరవీరుల చిత్రపటానికి క్యాండిల్‌తో నివాళులర్పించి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేశ్ మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీల ఉమ్మడి రిజర్వేషన్ల వల్ల అభివృద్ధి చెందని కులాలు నష్టపోతున్నాయని గ్రహించి మందకృష్ణ మాదిగ గత ముప్పై ఏళ్లుగా అలుపెరుగని పోరాటంచేసి ఎస్సీ వర్గీకరణ ఫలితాలను మాదిగ మాదిగ ఉపకులాలకు అందించే విధంగా సుప్రీంకోర్టు తీర్పునివ్వడం చారిత్రాత్మకమన్నారు.



కార్యక్రమంలో జిల్లానాయకులు జేరిపోతుల సుధాకర్, కొడిదేటి కుమార్, దర్శనాల రవి, మచ్చ అబ్బయ్య, వీహెచ్‌పీఎస్ నాయకులు తాళ్లపల్లి కుమార్, బిర్రు నాగేష్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.ఉదయ్‌కిరణ్, ముత్యాల నర్సయ్య, కొయ్యడ భిక్షపతి, దళిత సంఘాల నాయకులు ముసిపట్ల విజయ్, బిర్రు మధు, బీసీసంఘం నాయకులు కావటి ముత్యాలు, రఫీ, శ్రీనివాస్, యాదనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**-వర్గీకరణతోనే మాదిగ మాదిగ ఉపకులాల భవిష్యత్తు..:** సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ సమర్థిస్తూ తీర్పు వెల్లడించిన సందర్భంగా బచ్చన్నపేట మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఆద్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీచేసి సంతోషాన్ని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ 30ఏళ్ల పోరాటాన్ని ఆరు దశాబ్దాల మాదిగ జాతి ఆకాంక్షను నెరవేర్చిన మందకృష్ణ మాదిగకు ధన్యవాదాలు తెలియచేశారు. అధర్మం మీద ధర్మం, అసత్యం మీద సత్యం, ఓటమి మీద విజయం గెలిచిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అల్వాల ఎల్లయ్య ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు అల్వాల నర్సింగరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు,ఎంఎస్‌పీ మండల ఇన్‌చార్జి పాకాల కుమారస్వామి, సీనియర్ నాయకులు నల్ల అంజయ్య, మాజీసర్పంచ్ జి.ఇస్తారి, బేడ బుడగంజంగం మండల అధ్యక్షుడు సిరిపాటి రాందాస్, యూత్ జిల్లా అధ్యక్షులు చింతల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**-పలుచోట్ల అడ్డుకున్న పోలీసులు**

*జనగామ టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :*

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లాలో జనగామ జిల్లాకేంద్రంతోపాటు పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల తదితర మండలాల్లో పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. జనగామ జిల్లాకేంద్రంలో పార్టీ ముఖ్యనాయకులు పాల్గొని ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధానికి విఫలయత్నం చేయగా పోలీసులు వారి ప్రయత్నాన్ని విఫలం చేశారు. కాగా, నాయకులు రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని దగ్ధంచేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులుతోపాటు ముఖ్యనాయకులు, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున మహిళలు పాల్గొన్నారు.

**-దేవరుప్పులలో..:** దేవరుప్పుల మండలకేంద్రంలోని జనగామ-సూర్యాపేట రహదారి చౌరస్తాలో నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండలబీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ సృజన్‌కుమార్ సిబ్బందితో కలిసి అడ్డుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.



అనంతరం మండల మాజీ ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, జిల్లా నాయకుడు పల్లా సుందర్‌రాంరెడ్డి మాట్లాడుతూ అధికారం, అహంకారంతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని, ఆ వ్యాఖ్యలను ఖండించాలని, తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆడబిడ్డలందరికి జరిగిన అవమానమని, మహిళలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడడం శోచనీయం అన్నారు. కార్యక్రమంలో మండల సీనియర్‌నాయకులు కొల్లూరు సోమయ్య,ధరావత్ రాంసింగ్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు జోగుసోమనర్సయ్య, కోతి ప్రవీణ్, గేమానాయక్, గడ్డంరాజు, చింత యాదగిరి, కుతాటి నర్సింహులు, కిష్టయ్య, యాకయ్య, రమేష్, తిరుమలేశ్, యాదగిరి పాల్గొన్నారు.

**-పాలకుర్తిలో..:** పాల కుర్తి మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనంచేసి నిరసన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పుస్కూరి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ నల్లనాగిరెడ్డి,మాజీఎంపీపీ బాలునాయక్, పాముశ్రీను, దారశంకరయ్య, కారుపోతుల వేణు, మాచర్ల ఎల్లయ్య, జోగుగోపి, కళింగరావు, వీరమనేని హనుమంతరావు, కమ్మగాని వెంకటేశ్వర్లు, పోశాల వెంకన్న, బెల్లి యుగంధర్, మహేందర్‌నాయక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**- తరిగొప్పులలో..:** తరిగొప్పల మండలకేంద్రంలోస్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి చిలువేరు లింగం, గ్రామశాఖ అధ్యక్షుడు అంకం రాజారాం, తాజామాజీ సర్పంచ్‌లు ప్రభుదాస్, బుచ్చిరాజు, రవీందర్, నాయకులు వెంకట్‌రెడ్డి, సంజీవ, జుమ్‌లాల్, కృష్ణమూరినత, రామరాజు, శ్రీనివాస్, కుమార్, యాదయ్య, జైపాల్, వెంకటయ్య, రాజు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# తల్లిపాలు పిల్లలకు చాలా శ్రేష్టమైనవి

*జనగామ టౌన్, ఆగస్టు1 ప్రభాతవార్త :*



తల్లిపాలు చాలా శ్రేష్టమైనవని, అన్నిపోషక విలువలు కలిగిన తల్లిపాలను పిల్లలు పుట్టిన వెంటనే తాగించాలని అంగన్‌వాడీ టీచర్ వేముల స్వర్ణలత అన్నారు. జనగామ పట్టణంలోని సత్రం కాలనీ అంగన్వాడీ కేంద్రంలో నేటి (గురువారం) నుంచి ఈనెల 7వ తేదీ వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలలో భాగంగా పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ తల్లిపాలు పుట్టిన పిల్లలకు ఐదునిముషాలు తాగించాలని, పెరుగుతూ ఉన్న పిల్లలకు పది నుంచి పదిహేను నిముషాలు తల్లిపాలు తాగించాలని, అవి తేలికగా జీర్ణమవుతాయని, అన్ని పోషక విలువలు కలిగి ఉంటాయని, అదేవిధంగా తల్లికూడా ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయని, రోగ నిరోధక శక్తిని పిల్లల్లో పెంపొందిస్తుందని తెలిపారు. పిల్లల మానసిక శారీరక ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. చిన్నారుల్లో వచ్చే అన్నిరకాల క్యాన్సర్ల జబ్బులను నిరోధింపచేస్తాయని, తల్లి పిల్లలకు ఆరునెలల వరకు పాలు ఇవ్వాలని తెలిపారు. తల్లిపాలు బాగా రావాలంటే తల్లులు ప్రొటీన్స్, విటమిన్స్ ఉన్న ఆహారాలు తినాలని, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చేపలు, గుడ్లు తినాలని తెలియచేశారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు, బాలింతలు, తల్లులు, గర్భిణీస్త్రీలు అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.

# మల్కాపూర్ ఇండియన్ బ్యాంక్ ముందు సీపీఎం, రైతుసంఘం ధర్నా

*చిల్పూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :*

చిల్పూరు మండలం మల్కాపూర్ గ్రామంలోని ఇండియన్ బ్యాంకు ముందు తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రాపరినత సోమయ్య, చిల్పూరు సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేష్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాపూర్ ఇండియన్ బ్యాంకులో రుణాలు తీసుకున్న రైతులకు మొదటి విడత, రెండో విడత రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసినప్పటికీ బ్యాంకు పరిధిలో రైతులకు కాలేదని, ఇండియన్ బ్యాంక్ అధికారుల తప్పిదాల వల్ల వందలాదిమంది రైతులు టెక్నికల్ సమస్య మూలంగా రుణమాఫీకాకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం బ్యాంక్ అధికారులు మల్కాపూర్ ఇండియన్ బ్యాంకు పరిదిలో రైతుల పంట రుణాలను మాఫీచేయాలని తిరిగి కొత్త రుణాలను ఇవ్వాలని డిమాండ్‌చేశారు. బ్యాంక్‌లో రుణం తీసుకున్న రైతు ప్రమాదవశాత్తు మరణిస్తే రైతులు తీసుకున్న రుణం మొత్తం మాఫీచేయాలన్నారు. అదేవిధంగా ఖాతాదారులకు రెండులక్షల ఇన్సూరెన్స్ చెల్లించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆవుల ప్రభాకర్, శివరాత్రి సాలయ్య, ఆవుల లింగయ్య, కాసాని లింగయ్య, సాదం రామరాజు, సుంక బుచ్చయ్య, శివరాత్రి వెంకటయ్య, కసూనతరి కొమురయ్య, జంగం కట్టయ్య, కట్టరాజు, వల్లెపు వెంకన్న, కనకయ్య పాల్గొన్నారు.



# నెక్కొండ రైల్వే స్టేషన్‌లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలి

నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త

కేంద్ర రైల్వే మినిస్టర్ అశ్విని వైష్ణవ్‌ని నెక్కొండ రైల్వే స్టేషన్‌లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అలాగే ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్ రైలును తిరిగి పునరుద్దరించి శాశ్వతంగా ఆల్టింగ్ ఇవ్వాలని నెక్కొండ రైల్వే స్టేషన్ ఏడు మండలాల ప్రజలకు అందుబాటులో ఉండే ఏకైక రైల్వే స్టేషన్ కావడంతో నూతనంగగా శాతవాహన, చార్మినార్, నవజీవన్, షిరిడి, కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను నెక్కొండలో హాల్టింగ్ ఇవ్వాలని కోరుతూ గురువారం నర్సంపేట



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్‌లు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే మంత్రివర్యులు అశ్విన్ వైష్ణవ్ సానుకూలంగా స్పందిస్తూ జీఎంకి ఫోన్ చేసి వివరాలు తెలుసుకొని పరిష్కరించాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా నెక్కొండ రైల్వే స్టేషన్‌లోని పలు సమస్యలపై స్పెషల్ ఆఫీసర్ నియమించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు, పర్వతగిరి మాజీ జెడ్పిటిసి సింగులాల్ తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## వర్గీకరణకు చట్టబద్దత కల్పించిన మహానుభావులకు కృతజ్ఞతలు

నల్లబెల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త



ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మంద కృష్ణమాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితం ఆయా మహానుభావుల సూచన సలహా సహకారాలతో భారత అత్యున్నత న్యాయస్థానం నేడు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించడం అభినందనీయమని దీనికి సహకరించిన మహానుభావులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో అంబేద్కర్ కూడలి ముందు ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టుకు ఎస్సీ వర్గీకరణ కోసం చట్టబద్దత కల్పించానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం బానా సంచా పేల్చి మిఠాయిల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టారు. నాయకులు బొట్ల ప్రతాప్, మనుగొండ ప్రసాద్, బొట్ల నరేష్, దయాకర్, సాంబయ్య, ఇంద్రసేనా, సుధాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తే అధిక దిగుబడులు

చెన్నారావుపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త



రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని జేడిఎ ఉషాదయాల్ అన్నారు. గురువారం మండలంలోని లింగాపురం, ఉప్పరపల్లి గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటలను వ్యవసాయధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు మెలుకువలు పాటించాలన్నారు. సన్నకారు, చిన్నకారు రైతులు పంటల బీమాను ఎన్‌రోల్ చేసుకోవాలన్నారు. రైతుల రుణమాఫీలో సమస్యలుంటే రైతు వేదిక వద్ద ఉన్న విస్తరణ అధికారుల వద్దకు వెళ్లి నివృతి చేసుకోవాలన్నారు. సాగునీరు తక్కువగా ఉండటంతో వారి రైతులు తక్కువ రోజులల్లో కొతకు వచ్చే పంటను సాగు చేసుకోవాలన్నారు. అధికారులు సారంగం, వినయ్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులను అరికట్టాలి

నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం సీజనల్ వ్యాధులను అరికట్టాలని మరియు ఉపాధి హామీ కూలీలకు రావలసిన కూలీ డబ్బులను వెంటనే చల్లించాలని కోరుతూ నర్సంపేట మండల తాసిల్దార్‌కి మరియు ఎంపీడీఓకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి పాల్గొని మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టాలని మరియు ఉపాధి హామీ కూలీలకు రావలసిన కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపుల నిర్వహించి ప్రజలకు అన్ని రకాల మందులు అందజేసి వారి ప్రాణాలను రక్షించాలన్నారు. ప్రతి గ్రామంలో దోమ నివారణకు దోమల మందును స్ప్రే చేయాలన్నారు. అలాగే ఆరోగ్య కార్యకర్తల ద్వారా గ్రామంలో ఇంటింటికి తిరిగి సీజనల్‌గా వస్తున్న వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, జిల్లా నాయకులు శివరాత్రి కుమారస్వామి, అజ్మీర పుల్యా, అజ్మీర శివరాం, పివైఎల్ నాయకులు ఈర్ల అనిల్ కుమార్, నూకాలమరి మహేందర్, గొర్రె రాజు, భర్తీపాక మధు, గోర్రె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం తీర్పు అగ్రవర్ణ పాలకులకు చెంపపెట్టు

-ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త



సుప్రీం తీర్పు అగ్రవర్ణ పాలకులకు చెంపపెట్టు అని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సామాజిక న్యాయంనకు ఊపిరి పోసిందని దీన్ని తక్షణమే ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు మరియు కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. గత అనేక సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ వర్గీకరణపై సాగుతున్న ఈ పోరాటం న్యాయంమైందని ఎంసిపిఐయు మొదటి నుంచి ఇస్తున్నట్లు దానిలో భాగమే మేమెంత మందిమో మాకంతా వాటా అని 1999లో మహాజన ఫ్రంట్ ఏర్పడి దాని కోనసాగింపుగా నేడు తెలంగాణలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఏర్పడి పని చేస్తుందని అన్నారు.

## మధ్యప్రదేశ్ బోపాల్‌లో జరిగే గౌడ జాతీయ సమ్మేళనంను జయప్రదం చేయండి

-మోకుదెబ్బ రమేష్ గౌడ్

నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త



ఈ నెల 3,4 తేదీలలో మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని బోపాల్ పట్టణ కోలార్ రోడ్‌లోని ఆర్ఎన్ఎం కాలేజీ ఎల్ఎంసిటి యూనివర్శిటీ సెమినార్ హాల్‌లో జరిగే గౌడ జాతీయ సమ్మేళనంను జయప్రదం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మేళనంలో సదస్సుతో పాటు వివిధ దేశాలలో స్థిర పడిన గౌడ జాతి వధూవరుల పరిచయ వేదిక నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్లతో పిలువబడే గౌడ కలస్తులందరిని ఒకే తాటి పైకి తెచ్చి గౌడ జాతిని ఏకం చేయడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. దేశంలోని వివిధ రాష్ట్రలలో వివిధ పేర్లు గల గౌడ, శెట్టి, బలిజ, శ్రీ శయన, యాత, నాడార్, ఈడిగ, ఏజువా, జై స్వాల్, గుప్త, కలుచూరి తదితర గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ సమ్మేళనంను జయప్రదం చేయాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సమ్మేళనంకు తెలంగాణ రాష్ట్రం నుండి మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ది రాములు గౌడ్‌తో పాటు 20 మంది జాతీయ నాయకులు హాజరు అవుతున్నారని రమేష్ గౌడ్ తెలిపారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు

ఖానాపురం, ఆగస్టు 1, ప్రభాతవార్త



ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమ, మాధవిలు తల్లి పాల విశిష్టతపై అవగాహన పరిచారు. పుట్టిన ప్రతి శిశువు తల్లి పాలతో సమృద్ధి ఆరోగ్యాన్ని పొందుతారన్నారు. పిల్లల యొక్క ఎదుగుదలకు, రోగ నిరోధక శక్తికి తల్లిపాలు బాల్యంలో ఎంతో ప్రాముఖ్యమైనవని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, డా. జ్యోతి, సీహెచ్‌వో రాజయ్య, హెల్త్ సూపర్‌వైజర్ దామోదర్‌రెడ్డి, ఏఎన్ఎం సునీత, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు, సీఏలు, వివో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు

నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం నర్సంపేట త్రీ అంగన్వాడీ సెంటర్లో ముర్రుపాల గురించి తల్లులకు సిడిపిఓ విద్యా, డాక్టర్ నాగరాణి, సూపర్వేజర్ ఝాన్సీ, ఏఎన్ఎం సునీత తల్లిపాల గురించి తల్లులకు వివరించారు. అంగన్వాడీ టీచర్ శిరీష, ఆశా కార్యకర్తలు విజయ, సరిత, ఎడబ్ల్యూహెచ్ చంద్రకళ, గర్భిణీలు బాలింతలు, కిషోర్ బాలికలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఆడబిడ్డలపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా సిఎం దిష్టిబొమ్మ దహనం

నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఆడబిడ్డలపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా గురువారం నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. పార్టీ సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పైన ముఖ్యమంత్రి చేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగగా గురవారం పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాయిడీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో



ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవ స్థానం ఉందన్న కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ ఆడబిడ్డలను నమ్ముకుంటే ముంచుతారంటూ... జీవితం బస్టాండు పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి చేసిన నీచమైన వాఖ్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. దిష్టిబొమ్మల దహనంతో పాటు రేవంత్‌రెడ్డి వెంటనే తన వాఖ్యలను ఉపసంహరించుకొని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మహిళా కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం, బాణాల ఇందిరా, రాంబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, బీఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్, కార్మిక విభాగం పట్టణ అద్యక్షులు కొల్లూరి లక్ష్మీనారాయణ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల శ్రీనివాస్, పెండ్యాల యాదగిరి, పైసా ప్రవీణ్, నాయిని వేణు, చుక్క అనిల్, గద్దె చంద్రమౌళి, పెండెం వెంకటేశ్వర్లు, తోట సుదర్శన్, ఆబోతు రాజు, కొమ్ముల కరుణాకర్, పెరుమాండ్ల రవి పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి ప్రమాదాలను నివారించాలి

**-రవాణా శాఖ అధికారి సందానీ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ప్రమాదాల నివారణకు వాహన దారులు, డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని తెలిపారు. గురువారం భూపాలపల్లి సిఐ నరేష్‌తో కలిసి ఆర్డిఓ కార్యాలయంలో రహదారి నియమాలు పాటించుట, ప్రమాదాల నివారణ, వాహన దారులు పాటించాల్సిన నియమ, నిబంధనలపై లారీ ఓనర్ అసోసియేషన్, లారీ డ్రైవర్లుతో రోడ్డు భద్రతా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.టి.ఓ సంధాని మహ్మమద్ మాట్లాడుతూ...లారీ డ్రైవర్లు, మరియు ఓనర్లు రహదారి భద్రతా నియమాలను పాటించాలని అన్నారు. రహదారి ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఓవర్ స్పీడ్, ఓవర్ టేక్ చేయడం,మద్యం మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడం నేరమని తెలిపారు. అనుమతి లేని ప్రదేశాలలో వాహనాలను పార్కింగ్ చేయడం నిషేదమని, అలాంటి సంఘటనల వల్ల ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రతి వాహనదారుడు ఖచ్చితంగా రహదారి భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. సకాలంలో వాహన పన్నులు చెల్లించాలని, అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని డిటిఓ సందాని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, కాకతీయ లారీ ఓనర్స్ మరియు డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

**జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ**

## ఎంపీఓగా వీరస్వామి బాధ్యతలు స్వీకరణ

*కాటారం, ఆగష్టు 01, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పంచాయతీ అధికారిగా పిల్లి వీరస్వామి గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు విధులు నిర్వహించిన ఆర్.ఉపేంద్రయ్య సాధారణ బదిలీల్లో భాగంగా ఖమ్మంక వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎంపీఓ వీరస్వామి మాట్లాడుతూ... విధినిర్వహణలో మండల అభివృద్ధి కోసం పాటుపడతామని తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక**

*కాటారం, ఆగష్టు 01, ప్రభాతవార్త*



కాటారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల టిటిడబ్ల్యూఏహెచ్ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాల మేడిపల్లి హాస్టల్‌లో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మంతెన మౌనిక ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. బాలికలను వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు. బాలికలకు పర్సనల్ హైజిన్ గురించి మరియు హ్యాండ్ వాష్ గురించి మరియు హ్యాండ్ వాష్ గురించి భోజనానికి ముందు తరువాత చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలి, చేతుల పరిశుభ్రత గురించి ఎలా కడుక్కోవాలి హ్యాండ్ వాష్ చేసుకోవాలో వారికి ప్రత్యేకంగా తెలియజేశారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత గురించి మరియ పరిసరాల పరిశుభ్రత గురించి సీజనల్ వ్యాధుల గురించి వారికి అవగాహన కల్పించారు. వసతి గృహంలో వంటశాలను మరియు వంటలను కూడా పర్యవేక్షించారు. గురుకులంలో పరిశుభ్రత గురించి శానిటైజేషన్ గురింఇ పర్యవేక్షించారు. పిల్లలకు ఎప్పటికప్పుడు వండిన పదార్థాలను పెట్టాలని సూచించారు. దోమలు, ఈగలు వాలిన పదార్థాలను పిల్లలకు పెట్టరాదని తెలియజేశారు. జరిగిందని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ మంతెన మౌనిక, డాక్టర్ ప్రియాంక ఆరోగ్య విస్తరణాధికారి తిరుపతి రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ తేజావత్ సమ్మయ్య, మరియు ఏఎన్ఎం లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు జి. రవిశంకర్, మరియు ఆశా లక్ష్మీ ఆశ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సుప్రింకోర్టు తీర్పుపై ఎమ్మార్పిఎస్ సంబురాలు

*గార్ల, ఆగష్టు1 ప్రభాతవార్త:*



ఎస్సిల వర్గీకరణ విషయంలో సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పుపై ఎమ్మార్పిఎస్ హర్షం వ్యక్తం చేస్తు గురువారం స్థానిక నెహ్రుసెంటర్‌లో బాణాసంచా పేల్చి సంబురాలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు గిన్నారపు మురళి తారకరామారావు మాట్లాడుతు ఎస్సి వర్గీకరణపై ఇచ్చిన తీర్పు చారిత్రత్మకమైన తీర్పు, సామాజిక న్యాయాన్ని, రాజ్యాంగ స్పూర్తిని నిలబెట్టిందని, ఎస్సిల వర్గీకరణ కోసం తమవిలువైన ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులకు, వారికుటుం బాలకు ఎప్పటికి రుణపడి ఉంటామని నివాళ్ళు అర్పించారు. మాదిగ ఉపకులాల చిరకాల అకాంక్ష అయిన ఎస్సిల ఎబిసిడిల వర్గీకరణ అంశాన్ని సమర్థిస్తు సహకరించిన రాజకీయపార్టిలకు, సానుభూతి పరులకు, సుప్రిం కోర్టులో తీర్పు రావడానికి ప్రధానకారకులు దేశప్రధాని నేంద్రమోడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న, ఇల్లుటూరి శ్రీను, ఇమ్మడి వెంకన్న, అలవాలశ్రీను, పిడమర్తిదాసు, గిన్నారపు గగన్‌బాబు, రవీందర్, పెద్దపంగి కోటయ్య, గిన్నారపు దేవేందర్, రామకృష్ణ, తదితరులున్నారు.

## 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం విజయం

**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసరపు నరేష్**

**-మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం**

*మల్హార్‌రావు, ఆగష్టు 01, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల హనుమాన్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఏబిసిడి వర్గీకరణ చట్టబద్ధత సుప్రీంకోర్ట్ కల్పించిన సందర్భంగా ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరుగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అక్కపాక సమ్మయ్య అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాండ్ర మల్లేష్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంథని సమ్మయ్య మాదిగ బిజెపి పార్టీ అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్‌రావు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ముడతనపల్లి ప్రభాకర్ పోలోజు సత్యనారాయణ బూడిద సతీష్ మాదిగ ఎంఆర్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇందారపు ప్రభాకర్ మాదిగ నారమళ్ల నవీన్ మాదిగ ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు ఇందారపు సిద్దు మాదిగ ఖమ్మంపల్లి సందీప్ మాదిగ పిఎసిఎస్ మాజీ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు దేవనని రాజేశ్వరరావు కేసారపు రాజయ్య తుంగపల్లి సాత్విక్ నారమల్ల రాజయ్య కేసారపు బాలయ్య ఇందారపు అరుణ్ ఇందారపు కుమార్ ఇందారపు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## కృతజ్ఞత సభకు భారిగా తరలి విజయవంతం చేయండి

*గార్ల, ఆగష్టు1 ప్రభాతవార్త:*

గత25 యేండ్లుగా పరిష్కారానికి నోచుకోని భాషాపండితుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి హైదరాబాద్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు బారిగా తరలి విజయవంతం చేయాలని డి.ఆర్పి తండా హరీష్, ఆర్పిలు కొలిపాక శ్రీనివాస్, అరుణాదేవి,లు కోరారు. గురువారం మండల పరిధజ ముల్కనూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన డోర్నకల్, గార్ల, బయ్యారం మండలాలకు చెందిన భాషాపండితుల కాంప్లెక్స్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొన్నినెలలకే భాషాపండితుల సమస్యల పరిష్కారంలో ముఖ్యంమంత్రి రేవంత్‌రెడ్డి ఎనలేని కృషి చేశారన్నారు. భాషాపండితుల సమస్యల పరిష్కారంతో అందరికి పదోన్నతులు అభించినవన్నారు. హైదరాబాద్‌లోని ఎల్‌బిస్టేడిఎంలో నిర్వహించే కృతజ్ఞతసభకు పదోన్నతులు పొందిన ప్రతిఒక్క ఉపాద్యాయులు విధిగా హజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో బాషాపండితులు అబ్దుల్ అజీజ్, రాములు, రజిని, స్నేహలత, దస్తగిరి, జాటోత్ వీరన్న, విజయ, తదితరులున్నారు.



## మంత్రుల పర్యటనకు ఏర్పాట్లు పరిశీలన

**-మైదానం ఇండస్ట్రీయల్ పార్కు, పలు అభివృద్ది పనులకు శంకుస్థాపన**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*గణపురం, ఆగష్టు 01, ప్రభాతవార్త*



మండలంలోని మైలారం గుట్టపై ఈ నెల 3వ తేదిన రాష్ట్ర మంత్రులు జిల్లా పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం మైలారం గ్రామంలో ఇండస్ట్రీయల్ పార్కు తదితర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు మంత్రులు శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్టేజి ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం రాకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. మైదానాన్ని పరిశుభ్రం చేసి వాటర్ ప్రూఫ్ టెంట్, కుర్చీలు వేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వాహనాలు పార్కింగ్ స్థలాన్ని పరాశీలించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. విధులు కేటాయించిన సిబ్బంది ఎలాంటి అంతరాయం రాకుండా ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్లూఎస్ ఈఈ నిర్మల, ఆర్డిఓ మంగిలాల్, ఎంపిడిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోరిక సాయిశంకర్ జన్మదిన వేడుకలు

*గార్ల, ఆగష్టు1 ప్రభాతవార్త:*

మండల కాంగ్రెస్‌పార్టి ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ పార్టి ఉపాద్యక్షులు, సీనియర్ నాయకులు పోరిక సాయిశంకర్ జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్‌పార్టి కార్యనిర్వహక కమిటి అద్యక్షులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్ ఆద్వర్యంలో గురువారం స్థానిక మండల పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో మాజిఎంపిపి, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, శ్రీశక్తిఅవార్డు గ్రహత శంషాద్‌బేగం పాల్గొనగా వారితో కలిసి ఆయన జన్మదిన కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టిలో తనదైనశైలీలో పార్టి బలోపేతానికి విశేష సేవలందిస్తున్నారని, భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి పార్కిఇ, ప్రజలకు మరింత సేవలు చేసుకునేలా అయురారోగ్యాలను అందించాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కొనతం సత్యనారాయణరెడ్డి, గోదా మోహన్‌రెడ్డి, బాణోత్ హతిరాం, నాయక్, యాకూబ్‌పాష, పసుపులేటి వెంకటేష్, బొడ్డు నరసింహారావు, పోలంపల్లి భిక్షపతిగౌడ్, కాసర్లపద్మ, అజ్మీర బాబురావు, ఈదులపురం నాగరాజు, బొగ్గారపు నాగేశ్వరావు, భూక్యప్రసాద్, బాదావత్ వెంకటేష్, తదితరులున్నారు.

# రోడ్డును ఆక్రమించడం బాధాకరం

**-బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**

**-బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు లక్ష్మణరావు**

మహబూబాబాద్,ఆగస్టు1,ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలోని 35వ వార్డులో కొందరు అనేక ఏండ్లుగా ఉన్న రోడ్డును ఆక్రమించారని ఇది అత్యంత బాధాకరం అని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయినపల్లి లక్ష్మణరావు అన్నారు. గురువారం స్థానిక ప్రజలతో కలసి కబ్జాకు గురైన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35వ వార్డులోని వెంకటేశ్వర బజార్‌లో కొందరు అధికారాన్ని అడ్డంపెట్టుకొని అధికారులతో కుమ్మక్కై రోడ్డును కబ్జా చేశారని ఆరోపించారు. దొంగ పేపర్లు సృష్టించి హైకోర్టు నుండి ఆర్డర్ తెచ్చుకొని ఏళ్లతరబడి ఉన్న రోడ్డును మాయం చేసేందుకు కుట్రపన్నుతున్నారని అన్నారు. అట్టి రోడ్డుకు మున్సిపల్ పర్మిషన్ ఉన్న మరల బోర్డు పెట్టడానికి ఎలా పర్మిషన్ ఇచ్చిందని మండిపడ్డారు. ఆ రోడ్డు ప్రక్కనే రెండు ఎకరాల గల గ్రీన్ ల్యాండ్ ఎమైందని ప్రశ్నించారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లను రాత్రికి రాత్రి నరికివేయడం బాధాకరం అన్నారు. వెంటనే బోర్డును తొలగించి రోడ్డును కాపాడి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గద్దె నీరజ, నాయకులు భద్రయ్య, శ్రీనివాస్, చుక్కల నరేష్, సందీప్, రమేష్ నాయక్, కృష్ణ, సారయ్య, వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటిలను వెంటనే అమలుచేయాలి

బయ్యారం,ఆగస్టు1,ప్రభాతవార్త




కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటిలను వెంటనే క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సిపిఐ(ఎం.ఎల్) ప్రజాపంథా మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి జగ్గన్న, బయ్యారం మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యంలు డిమాండ్ చేశారు. గురువారం పథకాల అమలుకై స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రేషన్‌కార్డులు, కొత్త పెన్షన్‌లు, ఇండ్ల స్థలాల మంజూరు తదితర అనేక పథకాల అమలుకై ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు పూర్తి అయినా నేటి వరకు అమలు చేయలేదని ఈ విషయంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇచ్చిన మాట నెరవేర్చకపోతే గతంలో టిఆర్ఎస్‌కు పట్టిన గతి పడుతుందన్నారు. వారి వెంట నాయకులు ఉన్నారు.

## గిరిజన భూముల సమస్యను పరిష్కరించాలి

మహబూబాబాద్,ఆగస్టు1,ప్రభాతవార్త



జిల్లాలో ఉన్న గిరిజనుల భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్‌కు ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో గిరిజన మహిళలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజి పేరుతో గిరిజనుల భూములను ఆక్రమించుకుని కాలేజిని నిర్మించారని, మిగిలిన భూమిని స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు కబ్జా చేశారని ఆరోపించారు. ఇప్పటి వరకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. జిల్లా కార్యాలయం చుట్టూ అనేక సార్లు తిరిగినా ఎవరు సరైన సమాదానం ఇవ్వడం లేదని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి గిరిజనులకు న్యాయం చేయాలని వారు కోరారు. అదేవిధంగా జిల్లాలో అనేక మండలాల్లో గిరిజనులపై ఇదే తరహాలో భూములు లాక్కోవడం జరిగిందని వారు అన్నారు. సానుకూలంగా స్పందించిన హుస్సేన్‌నాయక్ తక్షణమే గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య బాలాజి, హతిరాంనాయక్, అనసూర్య, వినోద్, శ్రీను, రవీందర్, బాబుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి రూ.10వేల డొనెషన్

మరిపెడ,ఆగస్టు1,ప్రభాతవార్త

మండలంలోని తాళ్లఊకల్లు గ్రామపంచాయతీ పరిధిలోని చిత్తలూరి మల్లయ్య/ ఎర్రోళ్ల మల్లయ్య సహకరాంతో గ్రామపంచాయతీ అభివృద్ధికి తనవంతు సహాయంగా రూ.10వేలు డొనెషన్ చేశారని ఎంపిడివో విజయ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచ్‌ల పరిపాలన పూర్తి అయిన తర్వాత ప్రత్యేక అధికారుల పాలన రావడంతో నిధులు లేక గ్రామపంచాయతీలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మల్లయ్య లాంటి వ్యక్తులు ముందుకొచ్చి ఆర్థికసాయం అందించడం అభినందనీయం అన్నారు. శానిటేషన్ ఖర్చుల నిమిత్తం ఈ సాయాన్ని ఖర్చుచేయాలని పంచాయతీ కార్యదర్శి రవిని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దేవయ్య, మల్టిపర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సే మా బాధ్యత

**-గుంతలను పూడ్చివేయించిన పోలీస్‌శాఖ**

**-పట్టణ సిఐ పెండ్యాల దేవెందర్**

మహబూబాబాద్,ఆగస్టు1,ప్రభాతవార్త



సమాజ శ్రేయస్సే మా బాధ్యత అని వారు ఆపదలో ఉన్న సమయంలో రక్షించడమే కాకుండా ప్రమాదాలకు కారణమయ్యే గుంతలను సైతం మహబూబాబాద్ పోలీసులు జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు గురువారం పూడ్చివేయించారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ పెండ్యాల దేవెందర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు పట్టణంలోని మూడుకోట్ల సెంటర్, ఎఫ్ఆర్‌వో సెంటర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, జగన్‌కాలనీ, బస్టాండ్ ప్రాంతాలోని రోడ్లని గుంతలమయం కావడంతో వాహనదారులకు ప్రమాదాలు కలుగకుండా రోడ్లను మరామత్తు చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రజలు పోలీస్‌ల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలసిన కాంగ్రెస్ నాయకురాలు పద్మాబాయి

మహబూబాబాద్,ఆగస్టు1,ప్రభాతవార్త



మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు లకావత్ పద్మాబాయి గురువారం హైద్రాబాద్‌లో అసెంబ్లీ ఆవరణలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో కొన్నిచోట్ల సరైన వర్షాలులేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. పంటకాలం పూర్తి అయ్యే సమయం దగ్గర పడుతుండడంతో రైతులు ఆందోళ చెందుతున్నారన్నారు. ఆమె వెంట పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మక తీర్పు

**-సుదీర్ఘకాలం తర్వాత తీర్పు వెలువరించిన సుప్రింకోర్టు**

**-సూరుగు ఐలయ్య**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు1,ప్రభాతవార్త



సుదీర్ఘకాలం తర్వాత సుప్రింకోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువరించిందని గౌతమబుద్ద కాలనీ అధ్యక్షుడు సురుగు ఐలయ్య అన్నారు. ఈ మేరకు గురువారం ప్రధాని మోడి, మంద కృష్ణ మాధిగకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ గత 30 సంవత్సరాల పోరాట ఫలితం ఎస్సి వర్గీకరణ అన్నారు. వారికి ఎంతగానో రుణపడి ఉంటామన్నారు. గంధం శ్రీరాములు, శ్రీనివాసచారి, శంకర్, నాగచారి, శోభ, నర్సమ్మ, రాజమ్మ, రాజేశ్వరి, ఉప్పలమ్మ, కలమ్మ, రత్తమ్మ, రామారావు, శ్రీను, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవం

కురవి,ఆగస్టు1,ప్రబాతవార్త



ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని ఆటోడ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో గురువారం కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం వల్ల తాము ఆర్థికంగా చితికి పోయామని తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీరన్న, శ్రీమ అశోక్, వీరన్న, మహేష్, రామ్, లక్ష్మణ్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## 30వ వార్డులు సీసీరోడ్డు వేయించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు1,ప్రభాతవార్త



ఇటీవల కురిసిన వర్షానికి మున్సిపాలిటి పరిధిలోని 30వ వార్డులో రోడ్లన్ని బురదమయం అయ్యాయని వెంటనే సిసి రోడ్లు వేయించాలని సిపియం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చీపిరి యాకయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ 30వ వార్డులోని గుండ్లకుంటకాలనీ, నందినగర్, దాసరిబజార్‌లో రోడ్లన్ని బురదమయం అయ్యాయని దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోడ్లు సరిగా లేకపోవడం, సైడ్ కాలువ లేకపోవడం వల్ల మురికి నీరంతా రోడ్లపైకి చేరుతుందని అన్నారు. దీంతో ప్రజలు రోగాల బారిన పడే ప్రమాధం ఉందన్నారు. వెంటనే సంబందిత అధికారులు సిసిరోడ్లు వేయించి సైడ్ కాలువలను నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో పూల సురేష్, గాడిపల్లి శ్యామ్, రవి, వెంకటాద్రి, రాజేశ్వరి, నాగభూషణం, సుజాత, దేవెందర్, సురేందర్, శేఖర్, వీరభద్రం, శ్రీనివాస్, రాంబాబు, మహ్మద్, ఉపేందర్, రాంమ్మూర్తి, సతీష్, లలిత, కోటేష్ తధితరులు పాల్గొన్నారు.

## బయ్యారం తహశీల్దారుగా బి.విజయ

బయ్యారం,ఆగస్టు1,ప్రభాతవార్త



స్థానిక మండల రెవెన్యూ తహశీల్దారుగా బండారు విజయ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మంచిర్యాల నుండి బదిలీపై బయ్యారంకు వచ్చినట్లు తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన సయ్యద్ సాదియా సుల్తానా గత నెల 24న ఖమ్మం జిల్లాకు బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నూతన తహశీల్దారు విజయ మాట్లాడుతూ రెవెన్యూ పరమైన సమస్యలుంటే నేరుగా తనను సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ నారాయణ, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బయ్యారం ఎంపిడివో మృతి

బయ్యారం,ఆగస్టు1,ప్రభాతవార్త



బయ్యారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివోగా విధులు నిర్వహిస్తున్న బెక్కంటి శ్రీనివాసరావు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించారు. ఎంపిడివో మృతి పట్ల పలువురు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.

# తొర్రూరు వార్త

## సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం

తొర్రూరు,ఆగస్టు 01,ప్రభాతవార్త

ఎస్సీ ఎస్టీ ఉప వర్గీకరణకు సుప్రీ ం కోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని తీర్పును స్వాగతిస్తూ బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద మిఠాయిలు పంచిపెట్టి సంబురాలు చేశారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీ,ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమిస్తున్న పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య మాట్లాడుతూ గత ముప్పై ఏళ్ళుగా వర్గీకరణ కోసం చేసిన పోరాటానికి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కారణంగా



ఎస్సీ ఎస్టీ వర్గాలకు మేలు జరుగుందని తెలిపారు, ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్‌లో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపుతూ, వర్గీకరణ కోసం కృషి చేస్తానని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా వర్గీకరణ ఆగదు అని, ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక చొరవ చూపి కల సాకారం కావడంలో కీలక భూమిక పోషించారన్నారు. వారికి ఎస్సీ ఎస్టీ వర్గాల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సుప్రీం కోర్టు ధర్మాసనం ఇచ్చన తీర్పును అనుసరించి పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన వారికి నయామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు పల్లె కుమార్, పైండ్ల రాజేష్, గట్టు రాంబాబు, గట్ల భరత్, కాగు నవీన్, గంధం రాజు, చెన్నోజు విజయ్ కుమార్, నడిగడ్డ సందీప్, శీలం శ్రీనాథ్, నర్కుటి ఛలపతి రాజ్, భూక్యా నాగేష్ నాయక్, వెంకటరత్న ం తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై రమేష్‌బాబుకు సన్మానం

నెల్లికుదురు, ఆగష్టు 1, ప్రభాతవార్త



మండలానికి నూతన ఎస్సైగా విచ్చేసిన రమేష్‌బాబును గురువారం మర్యాధ పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాన్ని అందచేసి శాలువాతో సన్మానించినట్లు యాదవ హక్కుల పోరాట సమితీ జిల్లా అధ్యక్షులు రాపాక వీరభద్రయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్య వాల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

చిన్నగూడూరు,ఆగస్టు1,ప్రభాతవార్త

ఆగస్టు 1 నుండి 7వరకు తల్లిపాల వారోత్స వాలు నిర్వహిస్తున్నట్లు అంగన్వాడి టీచర్ జ్యోతి తెలిపారు. గురువారం మండలంలోని మేఘ్యతండా అంగన్వాడి సెంటర్‌లో తల్లిపాలపై



అవగాహన కల్పించారు. తల్లి పాలతోనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. తల్లిపాలను మించిన ఔషదం లేదని, బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు త్రాగించాలన్నారు. దీంతో బిడ్డ రక్తహీనత బారినపడకుండా ఉంటుందన్నారు.

## సేవా కార్యక్రమాలకు చేయూత అవసరం

తొర్రూరు,ఆగస్టు 01,ప్రభాతవార్త



సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అవసరమని తొర్రూరు ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. మెగా పవర్ యువసేన వ్యవస్థాపకుడు నడిగడ్డ యాదగిరి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని శివయాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని ప్రథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. శివయాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు నడిగడ్డ శైలజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎసై ్స మాట్లాడుతూ సమాజాన్ని సన్మార్గంలో నడపడంలో స్వచ్ఛంద సంస్థల కృషి ఎనలేనిదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పన, విద్యార్థుల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు పాటుపడటం ప్రశంసనీయమన్నారు. శివ యాద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న కర్యాక్రమాలు సమాజ పురోగతికి దోహదపడతాయన్నారు. తొర్రూరు వాసి నడిగడ్డ యాదగిరి సామాజిక, కళారంగాల్లో విశేష కృషి చేశారని, ఆయన ఆశయ సాధనకు అంకితమవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎంలు శారదా దేవి, గుంటుక యాకయ్య, మెగా పవర్ యువసేన గౌరవాధ్యక్షులు పాషా, స్థానికులు అలిసెరి రవిబాబు, వెల్తూరి నగేష్, అనుమాండ్ల ప్రవీణ్‌రెడ్డి, నడిగడ్డ సంపత్, నడిగడ్డ శ్రీశాంత్, పవర్ యువసేన సోదరులు కొండలే ఉమేష్, జక్కుల శంకర్, గట్ల సతీష్, జలకం శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

నెల్లికుదురు, ఆగష్టు 1, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మీక సంఘం జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం రాష్ట్ర కమిటీ



పిలుపులో బాగంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాజుకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గత 10సంవత్స రాలుగా రేషన్‌కార్డు ప్రభుత్వం రేషన్‌కార్డు ఇవ్వలేదని, ఈ ప్రభుత్వమైన తక్షణమే రేషన్‌కార్డులు అందచేయాలని, ఇండ్లులేని పేదలను ఇండ్లు అందచేయాలని, స్వంత స్దలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కొరకు రూ. 10లక్షలు అందచేయాలని, నిరుద్యోగులకు జాబ్ క్యాలేండర్ అందచేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందచేశామన్నారు.

## బదిలీపై వెళ్తున్న కార్యదర్శికి సత్కారం

చిన్నగూడూరు,ఆగస్టు1,ప్రభాతవార్త



మండల ంలోని మన్నెగూడెం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి బదిలీపై వెళ్తున్న స్వరూపను గురువారం గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి విశేష కృషి చేసిందన్నారు. త్రాగునీటికి, పరిశుభ్రతకు, వీదిదిపాల ఏర్పాటకు ప్రత్యేక చొరవ చూపిందన్నారు. అనంతరం గ్రామానికి నూతనంగా వచ్చిన కార్యదర్శి పిల్లి సాగర్‌కు గ్రామస్థులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకన్న, మహేందర్, వెంకట్, సోమన్న, చిరంజీవి, శ్రీనివాస్, లచ్చుమ్మ, సైదులు, వెంకటయ్య, వెంకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీవర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం

దంతాలపల్లి,ఆగష్లు 1, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షనీ యమని ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు మిడుతపల్లి వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి హరీష్ అన్నారు. గురువారం ఈ మేరకు ఎమ్మార్పిఎస్, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, భాణా సంచాకాల్చి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత మూడు దశాబ్దాలుగా మంద కృష్ణ చేసిన పోరాటం ఫలించిందన్నారు. సుప్రీం తీర్పును అసెంబ్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వాగతిస్తున్నామని తెలిపారు. కానీ ఆర్డినెన్సు వచ్చిన వెంటనే అమలుచేయాలని కోరారు. ఈ తీర్పుకు సహాకరించిన దేశప్రదాని నరేంద్రమోడీ చొరువ తీసుకుని సాధించి తీరారన్నాని, ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ, మాదిగ ఉపకులాలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ద్యంను సమర్ధవంతంగా నిర్వహించాలి

గార్ల, ఆగష్టు1 ప్రభాతవార్త:

వానాకాలం సీజన్ దృష్ట్య సీజనల్ వ్యాదులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శానిటేషన్, పారిశుద్ధ్యంపై దృష్టిసారించి సమర్ధవంతంగా నిర్వహించాలని డిఎల్‌పిఓ డి. కనకదుర్గ పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం స్థానిక మేజర్ గ్రామపంచాయితీ కార్యాలయాన్ని అకస్మికంగా సందర్శించి తనిఖీలు చేశారు. ఈసందర్బంగా ఆమే పంచాయితీ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్నిపంచాయితీలలో వాటర్ ట్యాంకులను శుభ్రం చేయిస్తు కోరినేషన్ చేయాలని, సైడ్‌డ్రైనేజిల పూడికతీతపనులు పటిష్టంగా నిర్వహించాలని, రోడ్లవెంట పిచ్చిమొక్కలు, గడ్డిపొదలు పెరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని, దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ఇటివల బదిలీపై వెళ్ళిన ఎంపిఓ రజిని సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కిషన్, తదితరులున్నారు.



## వలస కార్మికుల హక్కుల కోసం ఉద్యమించాలి

మరిపెడ,ఆగస్టు1,ప్రభాతవార్త

వలస కార్మికుల హక్కుల సాధన కోసం కార్మిక సంఘాలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్‌ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు పిలుపునిచ్చారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని అమృనాయక్ తండాలో జరిగిన వలస కార్మికుల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ 1979లో వలస కార్మికులకు చట్టం ఏర్పడిందని ఇప్పటికీ ఆ చట్టం ఉన్నట్లు కార్మికులకు తెలియనీయకుండా ప్రభుత్వాలు వారి హక్కులను కాలరాస్తున్నారన్నారు. భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వాలకు లక్షా 25వేల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి చెల్లిస్తుంటే అందులో కేవలం 87వేల కోట్లు ఖర్చు చేసినట్టుగా తప్పుడు లెక్కలు చూపుతున్నారని ఆరోపించారు. గత పదేళ్ల కాలంలో కేంద్రంలో మోడి, రాష్ట్రంలో కేసిఆర్ ఇద్దరు కుమ్మక్కై కార్మిక నిధిని కాజేశారని ఆరోపించారు. సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో దేశంలో వలస కార్మికుల హక్కుల కోసం పెద్దఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చిందన్నారు. అర్హులైన కార్మికులకు సంక్షేమ నిధి సక్రమంగా అందడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్లు తెరువాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వెంకన్న, దుండి వీరన్న, నందిపాటి వెంకన్న, సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య, మండల అధ్యక్షుడు వెంకన్న, బండ వీరస్వామి, యాదగిరి, మల్సూ ర్, వెంకట్రావు, ముత్తయ్య, సాంబయ్య, శ్రీను, శేషగిరి, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పద్దతులతో అధిక దిగుబడులు

నర్సింహులపేట,ఆగష్టు 1, ప్రభాతవార్త

రైతులు పంటల సాగులో ఆధునిక పద్దతులతో అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని పెద్దనాగారం, ముంగిమడుగు గ్రామాల్లో పెసర పంటలను పరిశీలించి ప్రస్తుతం పెసరపంటలో తీసుకోవల్సి న పద్దతులపై రైతులకు అవగాహణ కల్పించారు. రైతులు బోడ్క బీక్య, ఏఈఓ కరిష్మా తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు జూనియర్ కాలేజీ విద్యార్థిని ఆత్మహత్య

### న్యాయం చేయాలని పలు విద్యార్థి సంఘాల ఆందోళన
### - కాలేజీ ఫర్నిచర్ ధ్వంసం

*వరంగల్ క్రైమ్, ఆగస్టు 01, ప్రభాతవార్త :*

హనుమకొండలోని నక్కలగుట్టలో వై బ్రెంట్ జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ములుగు జిల్లా, మంగలపేట మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన ఏనుముల జనార్ధన్‌రెడ్డి కూతురు భవాని వైబ్రెంట్ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ఫస్టియర్ చదువుతుంది. అయితే బుధవారం అర్ధరాత్రి కాలేజి హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకుపాల్పడింది. విషయం తెలుసుకున్న విద్యార్థిని తల్లి దండ్రులు బందువులు కాలేజీకి చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపించారు.





**కాలేజీ యాజమాన్యమే బాధ్యత వహించాలి..**

మా కూతురు ఆత్మహత్యచేసుకునే పిరికి కాదని చదువుల్లో కూడా చురుగ్గా ఉందేదని కాలేజి యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే మా కూతురు చనిపోయిందని తల్లిదండ్రులు ఆరోపించారు. అయితే తన కూతురు మరణించిన విషయంకూడా కాలేజీ యాజమాన్యం గోప్యంగా ఉంచారని రాత్రి 10 గంటలకు ఫోన్ చేసి మీ అమ్మాయికి అనారోగ్యం ఉందని వెంటనే రావాలని చెప్పారని అయితే కాలేజీకి రావడంతోనే రోహిణి హాస్పిటల్‌కి తీసుకువెళ్లి అక్కడి నుండి గుట్టుచప్పుడు కాకుండా ఎంజీఎంకు తరలించి మృతదేహాన్ని మార్చురీలో ఉంచారని తన బిడ్డ మరణానికి కాలేజీ యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని ఆరోపిస్తున్నారు.

**పలు విద్యార్థి సంఘాల ఆందోళన ఫరిచర్ ధ్వంసం**

విద్యార్థిని మృతికి కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్యమే ప్రధాన కారణమని అసలు అది ఆత్మహత్యనా, హత్యనా అని అనుమానం కలుగుతుందని పలు విద్యార్థి సంఘాలురోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. విద్యార్థిని బంధువులు ఆగ్రహంతో కాలేజీకి చెందిన ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. విద్యార్థి కుటుంబానికి 50 లక్షలు ఎక్స్‌గ్రేషియాగా చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం అనుమతి లేకుండా నిర్వహిస్తున్న కళాశాల అయితే నగరం నడిబొడ్డున నడుస్తున్నవైబ్రేట్ కళాశాల ప్రభుత్వ అనుమతి లేకపోవడం ప్రభుత్వ అనుమతి లేదని పలుమార్లు ఇంర్ విద్యాశాఖ అధికారులకు మొరపెట్టుకున్నామని అయినా కాలేజీపై ఇంటర్ విద్యాశాఖ ఆధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని పలు విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.

## డెంగ్యూ జ్వరంతో నిండు గర్భిణీ మృతి

*శాయంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త*



మండలంలోని గట్లకానపర్తి గ్రామానికి చెందిన బొమ్మకంటి శిరీష డెంగీ జ్వరంతో మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. నిండు గర్భిణీ అయినా బొమ్మకంటి శిరీష వారం రోజుల్లో ప్రసవించే సమయంలోపే డెంగ్యూ జ్వరంతో మృతిచెందింది. మూడు రోజుల క్రితం హనుమకొండలోని కళ్యాణి హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స అందిస్తున్న క్రమంలో ప్లేట్లెట్స్ పూర్తిగా పడిపోవడంతో కడుపులో ఉన్న శిశువును బ్రతికించేందుకు డాక్టర్లు ప్రయత్నం చేసిన బతికించలేకపోయారని కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

**-ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది ఎక్కడ**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స అందించేందుకు ప్రతి గ్రామానికి ఆశా వర్కర్లతో పాటు ఏఎన్ఎంలను కేటాయించింది. కానీ ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని అంబేద్కర్ విద్యార్థి ఫెడరేషన్ ఏబిఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్‌కళ్యాణ్ మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు జీతాల కోసం మాత్రమే పనిచేస్తున్నారని, ప్రజలకు ప్రథమ చికిత్స అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రజల ప్రాణాలను హరించి వేస్తున్నారని అన్నారు. ఆశా వర్కర్లకు వాళ్ళ ప్రజలకు అందజేస్తున్న మందుల పేరు కూడా సరిగా చదవరాని వారికి మందులు ఇచ్చి ఇంటింటికి తిరగాలని ఏఎన్ఎంలు సంబంధిత డాక్టర్లు కార్యాలయాలకు పరిమితమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాయంపేట మండలంలోని గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పనితీరుపై జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

# జోరుగా చిట్టీల దందా

### -పేదల నడ్డివిరుస్తున్న వడ్డీ
### -గుట్టు చప్పడు కాకుండా దందా
### -బలైపోతున్న అమాయకపు ప్రజలు

*పరకాల- ప్రభాతవార్త:*

పరకాల పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు చీట్టీలు నడుపుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ప్రభుత్వ టీచర్లు, కుల సంఘాల నాయకులు, మరికొందరు యువత జోరుగా చీటీలు నడుపుతున్నారు. ప్రతి గ్రామంలో రూ. లక్షల కొద్ది చీటీలు నిర్వహిస్తున్నారు. చిటీల నిర్వాహకులు బ్యాంకులో వేస్తే 50 పైసలు కూడా వడ్డీ రాదని ఇక్కడైతే నెలకు రూ. 2 నుండి రూ.3 వరకు వడ్డీ కలిసోస్తుందని ఆశ చూపుతూ డబ్బులు వసూలు చేస్తున్నారు. అయితే ప్రైవేటు చీటిల్లో పెట్టిన పెట్టుబడి గాలిలో దీపం తయారై భద్రత లేకుండా పోతుంది. చీట్టి నిర్వాహకుడు నూటికి ఐదు శాతం వంతున కమీషన్ రూపంలో తీసుకుంటాడు. ఈ ప్రకారం రూ.లక్షకు నెలకు 5వేలు వంతున వస్తుంది. ఇలా ప్రతి నిర్వాహకుడు తమ పలుకుబడి, స్నేహితులు, బంధువులతో చీటీలు కట్టించుకుంటున్నారు. చిన్న స్థాయి నుంచి పెద్ద స్థాయి వరకు నెలకు 10వేల నుంచి 2.50 లక్షల వరకు కమీషన్ రూపంలో సంపాదిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి సులభతరమైన వ్యాపారానికి పన్ను పోటుగాని ఉండదు. ఎలాంటి లైసెన్స్ ఉండదు. అంతా జీరో వ్యాపరామే అయితే చీట్టిల మాటున జనం డబ్బులతో పారిపోవడం, ఐపి పెట్టడం వంటి సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో నిర్వాపకులపై ఎలాంటి ఫిర్యాదు చేసే అవకాశం ఉండదు. చేసేది లేక డబ్బులు పోగొట్టుకొని మౌనంగా ఉండాల్సిన పరిస్థితి. దీన్ని ఆసరాగా తీసుకున్న కొందరు చీట్టీల నిర్వాహకులు నష్టం వచ్చిందని, డబ్బులు చెల్లించలేమని నోటీసులు పంపిస్తున్నట్లు తెలుస్తోంది. అయినా కూడా జనంలో ప్రైవేటు చీట్టీల హవా తగ్గలేదు. జనం నాడిని గుర్తించిన చీట్టీల నిర్వాహకులు కాలం కలిసొస్తే దండుకుంటూ, కలిసిరాకపోతే ఉడాయిద్దాం అనే సామెతతో వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల కాలంలో పరకాల పట్టణంలోని ప్రైవేటు చిట్టీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు నష్టం వచ్చిందని చూపించి జనంతో సేకరించిన డబ్బులను దండుకొని ఉడాయించిన ఘటన తెలిసిందే. అయినా సభ్యులు న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించకపోవడం విశేషం. మరోవైపు ఇలాంటి ఘటనలు జరుగుతున్నా అధికారులు పట్టిపట్టనట్లు వ్యవమరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

**-డైలీ, వీక్లీ, నెలవారి చిట్టీ అంటూ డబ్బుల వసూళ్లు....**

రోజువారి వారంతపు, నెలవారి ఫైనాన్స్‌ల పేరిట తూతూ మంత్రంగా తీసుకున్న అనుమతులతో, ప్రభుత్వం అధికారులకు దొంగ లెక్కలు చూయిస్తూ ప్రభుత్వానికి ఇన్కమ్ ట్యాక్స్‌ను ఎగ్గొడుతూ, అమాయక నిరుపేద ప్రజలకు వ్యాపారులకు బురిడీ కొడుతూ వారి వద్ద ప్రాంసరీ నోట్లలో ఖాలీలను ఉంచుతూ నిరుపేద ప్రజల నుంచి దర్జాగా వడ్డీలను వసూలు చేస్తూ ఈ అక్రమ వ్యాపారాన్ని దర్జాగా కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ ఫైనాన్స్ చిట్టి వ్యాపారాలను అరికట్టాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో పడి చూసి చూడనట్లుగా వ్యవహరించడంపై ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమాయక నిరుపేద ప్రజల చిరు వ్యాపారాలు చేసుకునే వ్యాపారుల అవసరాలను ఆసరాగా తీసుకొని ఇష్టారీతిన అధిక వడ్డీలు వసూలు చేస్తున్న ప్రైవేటు ఫైనాన్స్‌లు అక్రమ చిట్టీ వ్యాపారులు నడిపే అక్రమార్కుల ఆగడాలు తట్టుకోలేక చిరు వ్యాపారులు అమయాక నిరుపేద ప్రజలు రోడ్డున పడాల్సిన పరిస్థితి నెలకొంది.

## నేరాలు-దారుణాలు

## వైబ్రెంట్ జూనియర్ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య

*హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త*



హన్మకొండలోని నక్కలగుట్టలో వైబ్రెంట్ జూనియర్ కాలేజిలో ఎంపిసి ఫస్టియర్ విద్యార్థిని ఏనుముల భవాని బుదవారం అర్ధరాత్రి కాలేజిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విద్యార్థి ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామం నుంచి కాలేజి హాస్టల్‌లో విద్యనభ్యసిస్తుంది. మృత దేహాన్ని ఎంజిఎం మార్చులో ఉంచారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉండగా విద్యార్థిని కుటుంబ సభ్యులు, బందువులు, ఎంజిఎం చేరుకొని దు:ఖసాగరంలో మునిగిపోయారు. కళాశాల వద్ద ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఈ వ్యక్తి కన్పిస్తే సమాచారం ఇవ్వండి
### ఎస్సై రమేష్‌బాబు
### మిస్సింగ్ కేసు నమోదు

*నెల్లికుదురు, ఆగష్టు 1, ప్రభాతవార్త*



ఎవ్వరికైన ఈ పోటోలో చూపించిన వ్యక్తి కన్పిస్తే సమాచారం ఇచ్చి సహకరించాలని స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మండలంలోని నర్సింహులగూడెం క్రషర్ మిల్లులో కూలీగా పనిచేయుటకు బీహార్ రాష్ట్రంనకు చెందిన లక్ష్మన్ కుమార్ పుట్టుకతోనే మూగ,చెవుడు వైకల్యంతో బాదపడుా ఉండేవాడు,నివాసం ఉంటున్న మండలంలోని వావిలాల గ్రామంనుండి 31.07.2024న ఇంటినుండి బైయటికిపోయి తిరిగి ఇంటికి రాకపోవడంతో,ఎంత వెతికినా సమాచారం తెలియకపోవడంతో స్థానిక పోలీస్‌స్టేషన్లో బంధువు శివప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఎవ్వరికైన పోటోలో చూపిన వ్యక్తి అచూకి లభిస్తే ఈ పొన్‌నెం: 871265 6985,8 712656986లకు గానీ స్థానిక పోలీస్‌స్టేషన్‌కు గాను సమాచారం ఇవ్వాలని సూచించారు.

## చికిత్సపొందుతూ రైతు మృతి

*రఘునాథపల్లి, ఆగష్టు 1 ప్రభాతవార్త :*



చికిత్స పొందుతూ రైతువ మృతిచెందిన సంఘటన మండలంలోని కుసుంబాం ఎతండాలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొర్ర ఉమల్ (32) వ్యవసాయంతోపాటు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో వ్యవసాయం కలిసి రాకపోవడంతో రూ.3లక్షల అప్పు అయ్యింది. దీంతో అప్పు ఎలా తీర్చాలనే మనస్థాపంతో ఇంట్లో ఎవరూలేని సమయంలో గత నెల 30న పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించగా వైద్యుల సూచనమేరకు మెరుగైన వైద్యంకోసం వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతిచెందాడు. మృతుడి భార్య బంగారి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ చారిత్రాత్మకం

మొదటి పేజీ తరువాయి

గడిచిన 50 సంవత్సరాల దళితుల చిరకాల వాంఛ సుప్రీం కోర్టు తీర్పుతో నెరవేరినట్లయింది. గిరిజన ఉపకుల సంఘాల వర్గీకరణ కోసం మాదిగ, గిరిజన సంఘాలు సుదీర్ఘకాలంగా పోరాటం చేస్తున్న విషయం విధితమే నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వాల నుండి నేటి సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వరకు, మాదిగ గిరిజన ఉపకులాలకు ఎబిసిడిలుగా వర్గీకరణ చేయాలని వారి సామాజిక ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచాలని విద్యా, ఉద్యోగ రంగాలలో తమను గుర్తించాలనే లక్ష్యంతో దళిత, గిరిజన నేతలు సుదీర్ఘ పోరాట ఫలితం సుప్రీం కోర్టు తీర్పుతో నెరవేరింది. సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ సమంజసమైనదే అని గురువారం ఢిల్లీ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడంతో అట్టి సుప్రీం కోర్టు తీర్పును తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్వాగతించారు. సుప్రీం కోర్టు తీర్పుపై మాదిగ ఉపకులాలు, బహు జనులు, గిరిజన సంఘాలు, రాష్ట్ర వ్యాప్తంగా హర్షం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్ర శాసన సభలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు కృతజ్ఞతలు తెలిపి వెంటనే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటించారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటనకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సుప్రీం కోర్టు తీర్పు చరిత్రలో నిలిచిపోతుందని, ఇది చారిత్రాత్మకమైనదని, బిఆర్ఎస్ నేతలు, ఎమ్మెల్యేలు, బిజెపి పార్టీ నేతలు సైతం సానుకూలంగా స్పందించారు. సుప్రీం కోర్టు తీర్పుతో వెనుకబడిన మాదిగ గిరిజన ఉప కులాలు విద్యా, ఉద్యోగ అవకాశాల్లో లబ్ది పొందుతారని ఆయా సామాజిక వర్గాలు సంబరాలు జరుపుకుంటున్నారు.



**-ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం: ఎమ్మెల్యే రేవూరి**

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. వర్గీకరణ తీర్పు త్వరగా వచ్చేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేశారని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో మాది గలకు విద్య, ఉద్యోగాల్లో అవ కాశాలు మెరుగు పడుతాయి. తెలంగాణ పోరాటంలో మాదిగ విద్యార్థుల తీర్పు మరువలేనిదని, వర్గీకరణపై సుప్రీం కోర్టులో న్యాయ నిపుణులతో వాదనలు విని పించా రన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఫలించింద న్నారు. వర్గీకరణపై సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మా సనం ఇచ్చిన తీర్పుకు మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీల మూడు దశాబ్దాల నిరీక్షణ ఫలించిందన్నారు. సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజం

## మున్సిపల్ కమిషనర్, కుడా వైస్ చైర్మన్ అశ్విని తనాజీ వాకాడే

*హనుమకొండ ఎడ్యుకేషన్, ఆగష్టు 01, (ప్రభాతవార్త) :*



ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్, కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. 36 ఏండ్లు కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థలో వివిధ హోదాలో మచ్చలేకుండా తన ఉద్యోగ విధులు నిర్వహించిన స్వామి గౌడ్ గురువారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మున్సిపల్ కమిషనర్, కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే హాజరై మాట్లాడుతూ వివిధ హోదాల్లో ఉద్యోగం చేస్తూ జేపీవోగా ఉద్యోగ విరమణ పొందిన తిప్పని స్వామి గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కాకతీయ పట్టణ అభివృద్ధిలో స్వామి గౌడ్ మార్క్ కనిపిస్తుందన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబానికి సమయం కేటాయించాలని సూచించారు. ఆయురారోగ్యాలతో జీవించాలని, భవిష్యత్ లో కూడా అభివృద్ధికి ఎలాంటా సేవా కావాలన్న అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ అజిత్ రెడ్డి, కుడా అధికారులు సిబ్బంది కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులుపాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్,ఆగస్టు1,(ప్రభాతవార్త)*



తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం అని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. తల్లిపాల వారోత్సవాలో భాగంగా గురువారం స్థానిక ఇందిరాకాలనీలో ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 1నుండి7వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. ఆయా శాఖల సమన్వయంతో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేయా లన్నారు. సీజనల్ వ్యాధులలో ప్రత్యేకంగా చిన్న పిల్లల ఆరోగ్య సమస్యలపై వైద్యాధికారులు దృష్టి సారించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వైద్యశాఖ, అంగ న్వాడి సిబ్బంది, పంచాయతీరాజ్, విద్యాశాఖ, మున్సిపల్ పరిధిలో కమిష నర్లు సమన్వయంతో సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. ఉన్నతాధికారులు సలహాలు, సూచనలు పాటించి సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లా వైద్యాధికారి కళావతి బాయి మాట్లాడుతూ తల్లి పాలతోనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుంద న్నారు. తల్లిపాలను మించిన ఔషదం లేదని, బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు త్రాగించాలన్నారు. దీంతో బిడ్డ రక్తహీనత బారినపడకుండా ఉంటుందన్నారు. తొలిదశలో శిశువులను అంటువ్యాధుల నుండి కాపాడడమే కాకుండా మనోవికాసానికి తోడ్పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడి సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్టం

## వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

*హనుమకొండ ఎడ్యుకేషన్, ఆగష్టు 01, (ప్రభాతవార్త) :*



ఖిల్లా వరంగల్ మండలం జక్కలొద్ది అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సీడీపీవో ఆధ్వర్యంలో జరిగిన తల్లిపాల వారోత్సవాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ తల్లులు, చిన్నారులతో ముచ్చటించారు. 'అమ్మ' పాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరిస్తూ నవజాత శిశువులకు తల్లి పాలే శ్రేష్టమని, బిడ్డ జన్మించిన గంటలోపే తల్లి ముర్రుపాలు పట్టించడం అత్యంత కీలకమని కలెక్టర్ అన్నారు. ఇవే బిడ్డకు ఔషదమని, కనీసం ఆరుమాసాలదాకా బిడ్డలకు సమృద్ధిగా తాపించాలి. లేదంటే.. అనేక అనారోగ్య సమస్యలు వేదిస్తాయని కలెక్టర్ అన్నారు. లేకుంటే శిశువులకే కాదు.. తల్లులు సైతం పలు రకాల జబ్బుల బారినపడే ప్రమాదం ఎక్కువని తెలిపారు. ఆరు మాసాలు దాక విధిగా తల్లిపాలే ఇవ్వాలన్న అవగాహనను ప్రతి అమ్మకు చెప్పాలిన బాధ్యత ఐసీడీఎస్ ఆరోగ్యశాఖలు, మహిళ సంఘాలపై ఉందని కలెక్టర్ అన్నారు. ఈనెల 7 వరకు నిర్వహించే తల్లి పాల వారోత్సవాలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రెండున్నరేళ్ల వయస్సు నుంచి ఐదేళ్ల పిల్లల వరకు ఆకర్షితులయ్యేలా అంగన్వాడీ కేంద్రాలలో వెసిన పిక్టర్ పెయింటింగ్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ ఈదురి అరుణ, జిల్లా సక్షేమ అధికారి హైమావతి, సిడిపిఒ, సూపర్వేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

## వరంగల్ జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా॥ సత్యశారద

*వరంగల్ క్రైమ్, ఆగష్టు 01, (ప్రభాతవార్త):*



ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని.. బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ డా॥ సత్య శారద సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అట్రాసిటీ కేసుల పెండింగ్, పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ అంశాలపై చర్చించి కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిరేశనం చేశారు. సమావేశంలో భాగంగా జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, గత సమావేశంలో చర్చించి తీసుకొన్ని చర్యల గురించి వివరిస్తూ 51 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అట్రాసిటి అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అన్నారు. ప్రతి నెల తప్పనిసరిగా గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించే సమావేశానికి తహసీల్దార్, ఎస్హెచ్ఓలు సంబంధిత శాఖల అధికారులు హాజరవ్వాలని కలెక్టర్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌సలో అందిస్తున్న మెనూ ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. చెన్నారావుపేట, నర్సంపేట, దుగ్గొండి మండ లాలలో గుడుంబా విరివిగా లభ్యం అవుతుందని అరి కట్టుటకు ఎక్సైజ్ అధి కారులు శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకొని సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. డీసీపీ రవీందర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటు చేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరుపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ సమీక్షలో జడ్పీ, సీఈవో రాంరెడి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషాదయల్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, ఇడబ్ల్యుఓ హైమవతి, ఏసీపీలు సురేష్, కిరణ్, ఎస్‌హెచ్ఓలు శివకుమార్, క్రాంతి కుమార్, తిరుపతి, సూర్యప్రకాశ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆనంద్, విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు చిన్న స్వామి, యాదగిరి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పుపై హర్షం

*పరకాల, ఆగస్టు 1, (ప్రభాతవార్త)*

ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లలో ఏబిసిడి వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ గురువారం సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తిలో తీర్పు వెలువరించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మాదిగలు ఇతర ఉపకులాలు 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఫలించిందన్నారు. రాష్ట్రాలకు ఉపవర్గీకరణ అధికారం ఉందని సుప్రీం తీర్పు ఇచ్చిందని చెప్పారు. వర్గీకరణ కోసం ఎమార్పీఎస్ 30 ఏళ్ళుగా పోరాటం చేస్తోందని ఎంతో మంది నేతలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ మేరకు న్యాయమూర్తులకు కేంద్ర ప్రభుత్వానికి ఎమ్మార్పిఎస్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, నాయకులు బొచ్చు అనంతరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని, శనిగరం సాంబయ్య, గుండెల్లి సదన్‌కుమార్, బొచ్చు రవి, ఏకు సారయ్య, చేరిపెల్లి మొగిళి, ఒంటేరు రాజు, గోవింద రవీందర్, మడికొండ సంపత్, బొచ్చు జెబిని, గొట్టె రమేష్, గోవిందా రాజేందర్, పోచయ్య, మల్లేషన తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త

ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నర్సంపేట పట్టణంలో నవ తెలంగాణ ఆటో యూనియన్ (బిఆర్‌టియు అనుబంధ సంఘం) ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో కేకు కట్ చేసిన అనంతరం వరంగల్ రోడ్డు కూడలి వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని, ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో 59మంది కార్మికుల ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆ యొక్క కుటుంబాలకు 50లక్షల ఎక్స్‌షియా చెల్లించాలని ప్రతి ఆటో డ్రైవర్‌కి జీవన భృతి కింద 12వేల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టిందని దాన్ని తక్షణమే ప్రతినెల 12వేల రూపాయల జీవన భృతి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆటో డ్రైవర్ల రక్షణ కోసం రాష్ట్రంలో 1000కోట్ల రూపాయలతో కార్పొరేషన్ను వెంటనే ఏర్పాటు చేయాలన రైతుల రుణమాఫీ చేసిన మాదిరిగానే ఆటో డ్రైవర్లకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మినారాయణ, నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు దేవుళ్లపల్లి గణేష్, జిల్లా కోశాధికారి పెండెం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు పెండ్యాల నర్సయ్య,




అంజపెల్లి రాజు, భగత్‌సింగ్ ఆటోమ యూనియన్ పట్టణ అధ్యక్షుడు తేజావత్ సాయి, ఉపాధ్యక్షులు గోనెల ప్రేమ్, కార్యదర్శి కాట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో...**

చెన్నారావుపేట మండల కేంద్రంలో ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను పురస్కరించుకొని ఆటో డ్రైవర్ల యూనియన్ గౌరవ అధ్యక్షులు కంది క్రిష్ణ రెడ్డి యూనియన్ అధ్యక్షులు బండారి సత్యం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని బ్యాంక్ నుండి పాత ముగ్ధుంపురం వరకు ఆటో డ్రైవర్లు భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సలహాదారలు నామ్‌పల్లి సంపత్, ముదురుకోళ్ల భిక్షపతి, ఉపాధ్యక్షులు సాదు రాజు, ప్రధాన కార్యదర్శి కొట్టం మోహన్, క్యాషియర్ ఉప్పుల రాజు, జాయింట్ సెక్రెటరీ అంద్రా చిన్నయ్య, సభ్యులు సుంకరి చిరంజీవి, సింగారపు ప్రవీణ్, కందికొండ రాజు, కరెడ్ల శివ, జంగిలి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు నామ్‌పల్లి సంపత్, ముదురుకోళ్ల బిక్షపతి, ఉపాధ్యక్షులు సాధు రాజు, ప్రధాన కార్యదర్శి కొట్టం మోహన్, క్యాషియర్ ఉప్పుల రాజు, జాయింటన సెక్రటరి అంద్ర చిన్నయ్య, సభ్యులు సుంకరి చిరంజీవి, సింగారపు ప్రవీణ్, కందికొండ రాజు, కరెడ్ల శివ, జంగిలి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...**

కార్మికులు హక్కుల సాధన కోసం చేయి చేయి కలిపి నిరంతరం శ్రమించాలని తాడు రాష్ట్ర అడ్వాయిజర్ బోర్డు మెంబర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ప్రపంచ ఆటో డ్రైవర్ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారుల గుండా ర్యాలీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్ల జీవనం కొనసాగించడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెయ్యి కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. డ్రైవర్లకు, పోలీస్, ఆర్టీ అధికారులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మోడెం విద్యాసాగర్, తాడు మండల అధ్యక్షుడు నర్సింహరాములు, కుమారస్వామి, కృష్ణాకర్, సంజీవ, సురేందర్, సాంబయ్య, శ్రీధర్, అడుప సాంబయ్య, గైని భాస్కర్, దేవేందర్, బాలు, రాజు, రాజేష్, స్వామి, చిరంజీవి, నేష్, కొలిపాక సాంబయ్య, దండు జనార్ధన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి సభ్యులు

నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త



పద్మశాలి సంఘం డివిజన్ గౌరవ అధ్యక్షులు నర్సంపేట పట్టణానికి చెందిన బాల్నే సర్వేశం సతీమణి బాల్నే చంద్రకళ మరణించగా వారి మృతదేహానికి నివాళులర్పించి, పూలమాలలను వేసి కుటుంబ సభ్యులను టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, పట్టణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి గుంటి వీర ప్రకాష్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళీ, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి నాడెం నాగేశ్వర్, 13వ వార్డు ఇన్చార్జ్ శ్రీరామోజు మురళీ, 16వ వార్డు అధ్యక్షులు బాణాల శ్రీనివాస్, 8వ వార్డు అధ్యక్షులు గీరగాని రమేష్, 5వ వార్డు ప్రధాన కార్యదర్శి కొప్పు అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవండ్ల రాంబాబు, మేడం కుమార్ పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌కు కృతజ్ఞతలు తెలిపిన సింగం ప్రశాంత్

నెక్కొండ, ఆగస్టు 1, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏబిసిడి వర్గీకరణు అసెంబ్లీలో



అమలు చేయడం, సంపూర్ణమైన మద్దతు రాష్ట్రం నుండి ప్రకటించడం మాదిగ కులాలకు ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయలేని పనిని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి దళిత శాసన సభ్యులందరి సమక్షంలో ఎబిసిడి వర్గీకరణ బిల్లులు ఆమోదం తెలపడం సంతోషకరమైన విషయం దీనికి యావత్తు దేశం ఎస్సీ, ఎస్టీ ప్రజలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకు రుణపడి ఉంటామని ఉద్యోగ నియామకాల్లో కూడా ఏబిసిడి వర్గీకరణ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పడం సంతోషకరమైన విషయమని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్ అన్నారు.

# ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి

నల్లబెల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త



ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఒక చోటు నుండి మరొక చోటుకి బదిలీ తప్పనిసరి అని గోపాలమిత్ర సంఘాల సభ్యులు పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన పశువైద్యాధికారి శ్రీనాథ్‌తో పాటు వెటర్నరి అసిస్టెంట్ కృష్ణవేణి ఇటీవల బదిలీ కావడంతో వారికి వీడ్కోల సమావేశం ఏర్పాటు చేసి గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోపాలమిత్ర సభ్యులు మాట్లాడుతూ ఉద్యోగి ఎక్కడికి బదిలీ అయినా తన కర్తవ్య నిర్వాహణలో పారదర్శకతతో ఉంటే ఎలాంటి సమస్యలు తలెత్తవని అందరిలో గుర్తించబడుతారని వారు పేర్కొన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన అధికారులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కొత్తగా విధుల్లో చేరిన పశువైద్యాధికారి వేణును సైతం సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మేడపల్లి పశువైద్యాధికారి నరేష్, జెవివోలు మల్లారెడ్డి, కర్ణాకర్, గోపాలమిత్రలు నర్సింహా, విజయ, వంశీ, స్థానిక రైతులు అనిల్, రత్నం, ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రం సిహెచ్‌వోగా భద్రయ్య

చెన్నారావుపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త



చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్‌వో(కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్)గా బాదావత్ భద్రయ్య నియమితులయ్యారు. ఇక్కడ సిహెచ్‌వో పనిచేసిన వెంకటేశ్వర్‌రావు కామారెడ్డి జిల్లా మాచారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ అయ్యారు. కాగా ఖమ్మం జిల్లా సింగరేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్‌వోగా పనిచేసిన భద్రయ్య చెన్నారావుపేటకు వచ్చారు. సిమెచ్‌వో భద్రయ్య గురువారం విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టారు. స్టాఫ్ నర్సు స్వరూప బదిలీ కాగా ఇక్కడ ఎక్కువ సంవత్సరాల పాటు పనిచేసిన మెరుగైన వైద్య సేవలు అందించిన స్టాఫ్ నర్సు స్వరూప బదిలీపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటకు వెళ్లారు. కాగా వరంగల్ నుండి ఎంజీఎంలో స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్న ఎస్తేరుబ్యులా చెన్నారావుపేటకు బదిలీ అయ్యి విధుల్లో చేరినట్లు వైద్యాధికారి తెలిపారు. అలాగే పర్వతగిరి పిహెచ్‌సి నుండి సూపర్‌వైజర్‌కి కిరియా చెన్నారావుపేట పిహెచ్‌సికి బదిలీ అయ్యి విధుల్లో చేరారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

ఖానాపురం, ఆగస్టు 1, ప్రభాతవార్త



ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాలు ఎక్కువ జరుగుతున్నాయని విద్యార్థులందరు వీటిపై అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులకు కూడా అర్థమయ్యేలా చెప్పాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉంటుందని సిఐ రాజగోపాల్ అన్నారు. మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో గల కస్తూర్బా పాఠశాలలో గురువారం సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాలు, 100, 1930, పోక్సో చట్టాలపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండి మన చుట్టు ఉన్న వారికి చట్టాలపై అవగాహన లేని వారికి తెలిసేలా చెప్పాల్సిన బాద్యత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రఘుపతితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

దుగ్గొండి, ఆగస్టు 1, ప్రభాతవార్త



విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందేవిధంగా చేయాలని ఎంపిడివో డా. అరుందతి అన్నారు. మండలంలోని ముద్దునూరు పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించి రుచికరమైన భోజనాలను పెట్టాలన్నారు. కాగా మైసంపల్లి గ్రామంలో మునుగచెట్ల నర్సరీలను పరిశీలించారు. స్వామిరావుపల్లి గ్రామంలో వన నర్సరీలను పరిశీలించారు. ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పులి రఘుపతి, అనిల్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో నిత్య పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలి

## -సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నల్లబెల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త



గ్రామాల్లో నిత్య స్వచ్ఛతలో భాగంగా నిత్య పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని మండల ప్రత్యే కాధికారి గోవిందరాజన్ పేర్కొన్నారు. ఉరువారం ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో నర్సింహమూర్తి అధ్యక్షతన పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రత్యేకాధికారి గోవిందరాజన్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ పరిసరాలలో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసేవిధంగా అన్ని శాఖల అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాదులతో ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు గ్రామాలలో చెత్త నిల్వ చేయకుండా గ్రామం అవుతలికి తరళించి పారిశుద్ధ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జనావాసాల మధ్య బురదగుంతలు లేకుండా చేయడంతో పాటు పిచ్చిమొక్కలను తొలగించి దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాదులు ప్రభలకుండా నిత్యం ఫాగింగ్‌తో పాటు బ్లీచింగ్ పిచికారి చేస్తూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన ఆదేశించారు. పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు, తదితర జనసంచారం ఉండే ప్రాంతాలలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు తప్పకుండా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పసరగొండ రవి, వైద్యాధికారి బి.పి.ఆచార్య, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*నల్లబెల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త*



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాదుల పట్ల వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలని నల్లబెల్లి వైద్యాధికారి రవీందర్ పేర్కొన్నారు. మండలంలోని ముచ్చింపుల ఆరోగ్య ఉపకేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ముందుగా రికార్డులను తనిఖీ చేయడంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. రాభోయే సీజనల్ వ్యాదుల పట్ల వైద్య సిబ్బంది ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. అనంతరం ముచ్చింపుల గ్రామాన్ని ఆయన సందర్శించి ప్రజలకు పారిశుద్ధ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. వీరి వెంట వైద్య సిబ్బంది ఆశావర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు తదితరులు ఉన్నారు.

## గుండం చెరువు తూమును మరమ్మత్తు చేయించాలి

*దుగ్గొండి, ఆగస్టు 1, ప్రభాతవార్త*



గత పది రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని తిమ్మంపేట గ్రామంలో గుండం చెరువు తూము లీకై బయటకు నీరు వస్తుందని బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తోటకూరి రాజు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని తిమ్మంపేట గుండంచెరువు చాలా పెద్దదన్నారు. ఇటీవల కురిసన భారీ వర్షానికి భారీగా చెరువులోకి నీరు వచ్చిందన్నారు. ఈ చెరువు ఆయకట్టు క్రింద దాదాపు 400ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. రైతులు వరినాట్లు వేయాలంటే సమృద్ధిగా చెరువులోకి నీళ్ల వచ్చాయన్నారు. తూము లీకు కావడంతో బయటకు భారీగా నీరు వెళుతుందన్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ రెవిన్యూ అధికారులు చొరవతో తూము మరమ్మత్తు చేయించి రైతులను ఆదుకోవాలన్నారు.

## విద్యార్థుల నైపుణ్యం పెంపొందించాలి

*దుగ్గొండి, ఆగస్టు 1, ప్రభాతవార్త*

విద్యార్థుల నైపుణ్యం పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు నిరంతరం పాటుపడాలని మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో గురువారం జాతీయ సాధన సర్వేపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సామార్థ్యాలకు ఆధారంగా విద్యార్థులు బోధించాలన్నారు. ఆటపాటల ద్వారా విద్యార్థుల స్థాయికి వెళ్లి పాటాలు బోదించాలన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించే విధంగా కృషి చేయాలన్నారు. నవంబర్ 12న జరిగే ఎన్ఏఎస్ జాతీయ సాధన సర్వే పరీక్షకు విద్యార్థులను ఏ విధంగా సంసిద్ధులను చేయాలో వివరించారు. ఆగస్టు 31న పదవి విరమణ పొందే రేవూరి రవీందర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, భద్రమ్మ, జ్యోతిలక్ష్మి, ఆర్‌పిలు రఘుపతి, ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎంఎ అజీజ్ రాజు, పోలోజు బిక్షపతి, గీతాబాయి, హరికృష్ణ, వెంకటేశ్వర్లు, సుభాషిణి, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ

*దుగ్గొండి, ఆగస్టు 1, ప్రభాతవార్త*



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన దూడల సారంగం ఇటీవల పురుగుల మందు తాగి మృతిచెందాడన్నారు. గురువారం మృతుని కుటుంబాన్ని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ సునీత కుమారుడు, కూతురిని పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ హత్య చేసుకున్న కౌలు రైతు సారంగం కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి భూయజమానులకు అందిస్తున్న కేంద్ర రాష్ట్ర సహాయాన్ని కౌలు రైతులకు వర్తించేలా చేయాలన్నారు. రైతు కుటుంబాలకు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒక ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఊరటి అంశాలరెడ్డి, లడె మోహన్‌రావు, రేమిడాల దామోదర్‌రెడ్డి, జంగ జనార్ధన్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## సేవలందించిన వారిని మరిచిపోరు

*దుగ్గొండి, ఆగస్టు 1, ప్రభాతవార్త*



ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించిన వారిని ఎప్పుడు మదిలో ఉంచుకుంటారని పశువైద్యాధికారి శారద అన్నారు. మండల కేంద్రంలో గురువారం డాక్టర్ రామ్మోహన్ బదిలీపై వెళ్లగా ఆయనను శాలువాలతో మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి సేవలందించిన వారిని ఎప్పుడు మదిలో ఉంచుకుంటారన్నారు. కాగా దుగ్గొండి పశువైద్యాధికారిగా సోమశేఖర్ విధుల్లో చేరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ, సిబ్బంది కవిత, శివ, కుమారస్వామి, రజియా తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్దులకు ప్రత్యేక వైద్య శిబిరం

*చెన్నారావుపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త*



మండల కేంద్రం చెన్నారావుపేటలో వయో వృద్దులకు గురువారం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సరోజ ఆధ్వర్యంలో వృద్దులకు పరిక్షించి మందులు పంపిణి చేశారు. అలాగే వైద్య సిబ్బంది వారికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారందరికి మందులు అందించారు. సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ మళీ వయసులో ఆరోగ్యం కాపాడుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ముఖ్యంగా మానసిక ప్రశాంతతో పాటు కొంత ఉదయం నడవడం చేయాలన్నారు. అంతేగాక ఆహారం మితంగా తీసుకొని శాకాహారాన్ని తీసుకోవడం మంచిదన్నారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రులకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌రాజు, సిహెచ్‌వో భద్రయ్య, మాజీ వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, అడుప సత్యయ్య, ఈగ సత్యనారాయణ, వరంగంటి కుమారస్వామి, నరసింహచారి, పోశయ్య, సాంబయ్యతో పాటు పంచాయతీ కార్యదర్శి వికాస్ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట ధ్రువతార కాచం కృష్ణమూర్తి వర్ధంతి

*బచ్చన్నపేట/ పాలకుర్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలోని చిట్యాల ఐలమ్మ స్మారక భవనంలో కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 18వ వర్ధంతి సంస్మరణ సభను వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. సంఘం ఆధ్వర్యంలో కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కార్మికసంఘం జిల్లా సహాయ కార్యదర్శి సోమసత్యం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట విప్లవ యోధుడు నాటి భూస్వామ్య నిజాం రజాకారుల దౌర్జన్యాలను ఎదురించేలా ప్రజల్లో విప్లవాగ్ని రగిలించిన ధీరుడు కాచం కృష్ణమూర్తి అని కొనియాడారు. కార్యక్రమంలో కార్మికసంఘం నాయకులు పాల్గొన్నారు.

**– కృష్ణమూర్తి ఆశయసాధనకోసం పోరాడాలి..:**

తెలంగాణ సాయుధ పోరాట సమరయోధుడు భూమికోసం భుకినతకోసం వెట్టిచాకిరి విముక్తికోసం దున్నేవాడికే భూమి కావాలని కూలీ పెంచాలని సాగిన పోరులో అగ్రభాగాన నిలిచిన కాచం కృష్ణమూర్తి ఆశయసాధనకోసం పోరాటాలు చేసిన తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం బచ్చన్నపేట మండల అధ్యక్షులు ఇంజ ఎల్లయ్య పిలుపునిచ్చారు. గురువారం బచ్చన్నపేట మండలకేంద్రంలోని స్థానిక చౌరస్తావద్ద కాచం కృష్ణమూర్తి 18వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్మికసంఘం మండల ఉపాధ్యక్షులు లక్ష్మీ, ఈదమ్మ, మనోహర్, రాజవ్వ, వెంకటవ్వ, నవనీత, సంపూర్ణ, మమత, ప్రేమలత, శ్రీలత, సుమలత, లక్ష్మి, నరసింహ,స్వామి పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి ఎంపీడీఓగా మల్లికార్జున్

*బచ్చన్నపేట, ఆగస్టు1 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట ఎంపీవో, ఇన్‌చార్జి ఎంపీఓగా మల్లికార్జున్ గురువారం విధుల్లో చేరారు. బచ్చన్నపేట ఎంపీఓ, ఎంపీడీవోగా విధులు నిర్వహించి బదిలీ అయిన రఘురామకృష్ణ లింగాలఘణపురం వెళ్లగా ఆయన స్థానంలో లింగాలఘణపురం లో విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున్ బచ్చన్నపేటకు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా మల్లికార్జున్‌ను మర్యాదపూర్వకంగా పంచాయతీ కార్యదర్శుల, కారోబార్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రశాంత్, భాను, రాజశేఖర్, రాధాక్రిష్ణ, శ్రీనివాస్, మధు, కరుణాకర్, ప్రశాంత్, మోకు కవిత, బృంగి రూపాచైతన్య, సౌజన్య,కిరణ్; సతీష్‌రెడ్డి, దేవిప్రసాద్, అనిలాజ్, ఉపేందర్, రమేష్, వెంకటేశ్, శ్రీనివాసాచారి, నర్సింహాచారి, నరేష్, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శికి సన్మానం

*తరిగొప్పుల, ఆగస్టు 1 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని అంకుషాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి కంకటి రవీందర్ అబ్దుల్‌నాగారం గ్రామానికి బదిలీపై వెళ్లారు. నూతనంగా ఆమనగంటి మహేందర్ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది 21సంవత్సరాలుగా గ్రామానికి చేసిన సేవలను గుర్తుచేస్తూ బదిలీపై వెళ్లిన కార్యదర్శి రవీందర్‌ను శాలువాతో సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో కారోబార్ సాంబారి కృష్ణ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# దళితబంధు నిధులు తక్షణమే విడుదల చేయాలి

**-నియోజకవర్గ కన్వీనర్ ఏకు కార్తిక్**



*పరకాల, ఆగస్టు 1, ప్రభాతవార్త*

దళితబంధు పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు అందించిన నిధులను తక్షణమే విడుదల చేసి నిరుపేద దళితులకు న్యాయం చేయాలని బిఆర్ఎస్ నియోజకవర్గ కన్వీనర్ ఏకు కార్తిక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టుతో దళితబంధు ఉద్యమాన్ని ఆపలేరన్నారు. రెండవ విడుత దళితబంధు నిధులను విడుదల చేయాలని అడిగితే అధికార కాంగ్రెస్ పార్టీ అర్ధరాత్రి అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. దళితులపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే కేటాయించిన నిధులను లబ్ధిదారుల అకౌంట్లో జమచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేద దళిత యువతి యువకులకు ఉపాధి కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో దళిత బంధు పథకం అమలుకు రూపకల్పన జరిగిందన్నారు. ఈ పథకంలో లబ్ధిదారుల ఎంపిక చేశారన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలతో కూడిన ఎంపిక బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేసే సమయానికి ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో కలెక్టర్ల ఖాతాలో దళిత బందు లబ్ధిదారులకు నిధులు ఫ్రీజ్ కావడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారములోకి వస్తే దళిత బందు యూనిట్ల నిధులు 10లక్షల రూపాయల నుండి 12లక్షల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ హయాంలో మంజూరైన దళితబందు లబ్ధిదారుల యూనిట్లకు నిధులు విడుదల చేయడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి దళిత, యువతీ యువకులందరి ఉపాధి కోసం నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో ప్రకటించిన హామీ మేరకు 12 లక్షల రూపాయల చొప్పున అందించాలన్నారు. హక్కులను కాలరాస్తే దళితులలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేస్తామని కార్తిక్ హెచ్చరించారు.

## సోమయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందించిన పెద్ది

*దేవరుప్పుల, ఆగస్టు 1 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు జోగు సోమయ్య మరణించగా విషయం తెలుసుకున్న పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు చిలుకూరి నర్సయ్య, మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్, తోటకూరి రమేష్, ఉప్పుల ప్రకాష్, గోడిశాల శ్రీనివాస్, రెడ్డి రాజుల కిష్టయ్య, రెడ్డిరాజుల రమేష్, కారుపోతుల మహేందర్, తోటకూరి మహేష్, కారుపోతుల సురేష్, రెడ్డిరాజుల ఎల్లప్ప పాల్గొన్నారు.

## పసిబాబును ఆదుకోవాలని తల్లిదండ్రుల విన్నపం

*రఘునాథపల్లి, ఆగస్టు1 ప్రభాతవార్త :*



మండలంలోని మండేలగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి బాబు-కళ్యాణి దంపతులకు కొద్దిరోజుల క్రితం బాబు జన్మించాడు. పుట్టుకతోనే శ్వాసకోశ నాళం, ఆహారనాళం అతుక్కుపోయింది. గుండెలో రంధ్రం పడింది. దీంతోపాటు ఒకే కిడ్నీ ఉండి అంకుర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాబు ఆపరేషన్‌కు రూ.7లక్షలు అవసరం అవుతున్నాయని, నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడి తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి చూసి చలించిపోయిన మండలగూడెం గ్రామానికిచెందిన ఆరూరి గంగా ఎల్లేశ్ దంపతులు బాధిత కుటుంబానికి రూ.5వేలు విరాళం అందించారు. ఈసందర్భంగా వారు ఇంకా ఎవరైనా విరాళం ఇచ్చే దాతలు ఉంటే బాధిత కుటుంబానికి తోచిన ఆర్థికసాయం అందించాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

*చిల్పూరు, ఆగస్టు1 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలం కొండాపూర్ గ్రామంలో ఇటీవల కాలంలో ఆకస్మికంగా మరణించిన ఇట్టబోయిన రవి కుటుంబానికి కొండాపూర్ గ్రామ ముఖ్యనాయకులు కులాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా రూ.44వేలు ఆర్థికసాయంను గురువారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఝాన్సీరెడ్డికి అభినందనలు తెలిపిన కాంగ్రెస్‌నాయకులు

*పాలకుర్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అమెరికాలో ప్రముఖ సభకు వెళ్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాక్స్ తొర్రూరు చైరమన్, వరంగల్ డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు అనుమాండ్ల తిరుపతిరెడ్డి, పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, కుమారస్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలి

**- మెరుగైన వైద్యం అందించాలి**

**- ఆస్పత్రిలో ఔషధాల కొరతలేకుండా చూసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :*

వైద్యులు రోగులకు మెరుగైన వైద్యం అందించడమే కాకుండా ప్రతీరోజూ రోగులకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. గురువారం జిల్లాకేంద్రంలోని ఏరియా ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆస్పత్రికి చెందిన పలు రికార్డులను తనిఖీచేసి ప్రజలకు డెంగ్యూ, మలేరియా, ఇతర సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, వారికి విస్తృతస్థాయిలో ప్రచార అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం ప్రజలకు అందిస్తున్న వైద్యసేవల గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఓపీ సేవలకు సంబంధించిన ఔట్, ఇన్‌పేషెంట్ల వివరాలపై ఆరాతీశారు. ఓపీ సేవలను మరింతగా పెంచాలని సూచించారు. అలాగే ఆస్పత్రిలోని హెచ్‌ఐవీ సెంటర్‌ను పరిశీలించి హెచ్‌ఐవీ పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఆస్పత్రిలో ఔషధాల కొరత లేకుండా సరిపడా నిల్వలు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అనంతరం రక్తనిధి వార్డును తనిఖీ చేసి రక్తనిల్వలు సరిపడా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని, అదేవిధంగా ఎంసీహెచ్ ఆస్పత్రిలో కూడా రక్త నిల్వకేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరోగ్యశ్రీ వార్డును పర్యవేక్షించి ప్రతీరోజు వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలని, వారితో స్నేహపూర్వకంగా మెలగాలని, మెరుగైన వైద్య అందించి పేద ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు. జనరల్ వార్డును సందర్శించి వార్డులోని రోగులను ఆప్యాయంగా పలకరించి వారి ఆరోగ్యసమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం దృష్ట్యా ప్రజలు అనారోగ్యం బారినపడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. తనిఖీలో ఇన్‌చార్జి సూపరింటెండెంట్ కేశవనాథ్, హెచ్ఓడీలు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**- స్వచ్ఛ-పచ్ఛదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ కలెక్టరేట్, ఆగస్టు 1 ప్రభాతవార్త :*



అధికారులు సమన్వయంతో పనిచేసి స్వచ్ఛ-పచ్ఛదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా స్వచ్ఛ-పచ్ఛదనం కార్యక్రమంపైమండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 5నుంచి 9వరకు స్వచ్ఛ-పచ్ఛదనం కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు 5న ఈ కార్యక్రమం ప్రారంభించనున్నందున మండల గ్రామస్థాయిలో కమిటీల ద్వారా గ్రామాల వారిగా టీమ్‌లను ఏర్పాటుచేసి సమావేశాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమంపై దిశా నిర్దేశం చేయాలన్నారు. అలాగే మున్సిపాలిటీలోని 30వార్డుల్లో టీమ్‌లను ఏర్పాటు చేసి యాక్షన్‌ప్లాన్ రూపొందించాలన్నారు. ప్రతీ గ్రామపంచాయతీ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పాఠశాలల భోజనశాల వద్ద, రైతు వేదికలప్రాంగణాల్లో , ప్రభుత్వ ఆస్పత్రుల ప్రాంగణాల్లో కిచెన్ గార్డెన్‌లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, వాటిలో ఆకుకూరలు, కూరగాయలు, తదితర ఆరోగ్యాన్ని అందించే ఆహార మొక్కలను నాటి పెంచాలన్నారు. కార్యక్రమాన్ని సరైన విధంగా అమలుచేసిన ఐదు ఉత్తమ గ్రామపంచాయతీలను ఎంపికచేసి పంచాయతీ కార్యదర్శులకు ఆగస్టు 15న అవార్డులు ఇస్తామని, అలాగే మూడు ఉత్తమ మండలాలను ఎంపికచేసి ఎంపీడీవో, ఎంపీఓలకు సన్మానకార్యక్రమం నిర్వహిస్తామని, రెండు ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేసి పురస్కారాలను అందిస్తామన్నారు. సమీక్ష సమావేశంలో మండల ప్రత్యేకాధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఫారెస్ట్ అధికారులు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

